జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 16 సంచిక 28 విశాఖపట్నం బుధవారం 20 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00


## మంచి జరిగిందని..

# నమ్మితేనే ఆదరించండి

## ముఖ్యమంత్రి జగన్




కర్నూలు : వైసీపీ పాలనలో ప్రతి ఒక్కరికీ మంచి జరిగిందని భావిస్తేనే వచ్చే ఎన్నికల్లో ఆదరించండనీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా లక్కసాగరం వద్ద హంద్రీ నీవా నుంచి 77 చెరువులకు నీరు ఇచ్చే పంప్ హౌస్ ను లక్క సాగరం వద్ద ఆయన ప్రారంభించారు. అనంతరం డోన్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన పార్టీ, ఎల్లో మీడియాలపై సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందే చంద్రబాబు నాయుడు జీవోలు తీసుకువచ్చే వారని అదంతా కేవలం హడావిడి కోసమేనని సీఎం జగన్ విమర్శించారు. రాయలసీమ నీటి కష్టాలు తనకు తెలుసని, కరువు జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాలకు మెట్ల ప్రాంతాలకు సాగునీరు అందుతుందన్నారు. లక్కసాగరం పంప్‌హౌస్ ద్వారా 77 చెరువులకు నీరు అందుతుందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి చెరవులకు నీటి కేటాయింపు జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదన్నారు. ఎన్నికలకు 4 నెలలకు ముందు చంద్రబాబు జీవోలు, శంకుస్థాపనలు చేశారన్నారు. ప్రాజెక్ట్ కోసం భూమిని కూడా కొనుగోలు చేయలేదని, కేవలం టెంకాయలు కొట్టడానికి ఏదో నామమాత్రంగా 8 ఎకరాలు కొనుగోలు చేశారన్నారు. తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానన్నారు. అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు తీర్చేందుకు చర్యలు తీసుకున్నానన్నారు. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. హంద్రీనీవాను దివంగత మహానేత వైఎస్సార్ పూర్తి చేశారన్నారు. ఆ మహానేత బిడ్డ హయాంలో ప్రజలకు మంచి జరుగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్ట్‌ల పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. రూ. 253 కోట్లతో ప్రాజెక్ట్‌ను పూర్తి చేశామన్నారు.

డోన్, పత్తికొండ నియోజకవర్గాలకు మంచి జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్ట్‌లను పట్టించుకోని పరిస్థితి ఉండేది. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ లిఫ్ట్ పనులు చేపట్టామన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను వడివడిగా పూర్తి చేస్తున్నామన్నారు. రెండో టన్నెల్ పూర్తి చేసి అక్టోబర్‌లో ప్రారంభిస్తున్నామన్నారు. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నది తమ ప్రభుత్వమేనన్నారు.

## 'కాలం చెల్లిన చట్టాలకు చరమగీతం పాడి,

# కొత్త చట్టాలను స్వాగతించాలి

## ప్రధానమంత్రి నరేంద్ర మోడి



న్యూఢిల్లీ : " కాలం చెల్లిన చట్టాలకు చరమగీతం పాడి కొత్త చట్టాలను స్వాగతించాలి " అని ప్రధాని మోడి అన్నారు. మంగళవారం పాత పార్లమెంటు భవనం వద్ద పార్లమెంటు సభ్యులంతా చేరుకొని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఫోటోలను దిగారు. కొత్త పార్లమెంటు భవనంలో ప్రత్యేక సమావేశాలను ప్రారంభించనున్న వేళ ... ముందుగా ఉభయ సభల సభ్యులు పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ వారసత్వంపై అందులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన మంత్రి మోడి ప్రసంగించారు.

**ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యం ఈ సెంట్రల్ హాల్ : ప్రధానమంత్రి మోడి**


ప్రధాని మోడి మాట్లాడుతూ ... ఈ సెంట్రల్ హాల్ ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచిందన్నారు. పాత పార్లమెంట్ భవనం ఇకపై సంవిధాన్ సదన్‌గా ఉండనుందని ప్రకటించారు. మన రాజ్యాంగం ఈ సెంట్రల్ హాల్‌లోనే రూపుదిద్దుకుందని తెలిపారు. ఆంగ్లేయుల నుంచి రాజ్యాధికారం అందుకున్నది కూడా ఈ సెంట్రల్ హాల్‌లోనేనన్నారు. 1952 నుంచి 41 మంది వివిధ దేశాధ్యక్షులు ఇక్కడే ప్రసంగించారని గుర్తు చేశారు. రాష్ట్రపతులు 86 సార్లు ఇక్కడ తమ ప్రసంగాలను వినిపించారని అన్నారు. ఇక్కడి నుంచే 4 వేలకుపైగా చట్టాలను ఆమోదించుకున్నామని హర్షాన్ని వ్యక్తం చేశారు. అనేక కీలక చట్టాలను ఉమ్మడి సమావేశాల ద్వారా ఆమోదించుకున్నామన్నారు. తీవ్రవాద వ్యతిరేక చట్టాలు, ట్రిపుల్ తలాక్ చట్టాలు ఇక్కడే ఆమోదం పొందాయన్నారు. ఆర్టికల్ 370 నుంచి విముక్తి కూడా పార్లమెంట్ ద్వారానే జరిగిందన్నారు. దాంతో ప్రస్తుతం జమ్మూకాశ్మీర్ శాంతిపథంలో పయనిస్తోందని ప్రధాని మోడి చెప్పారు. తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా కీలక నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని అన్నారు.

**పెద్ద నిర్ణయాలు తీసుకోకుండా పెద్ద మార్పులు తీసుకురాలేం : ప్రధాని మోడి**

'' మా ప్రభుత్వం తీసుకుంటోన్న నిర్ణయాలతో భారత్‌లో కొత్త చైతన్యం వస్తోంది. మనం ఎంత వేగంగా నిర్ణయాలు తీసుకుంటామో అంత వేగంగా ఫలితాలు వస్తాయి. సాంకేతికతను అందించడంలో మన దేశ యువత ముందువరుసలో ఉంది. ప్రజల ఆకాంక్షలు ఉజ్వలంగా ఎగసిపడుతున్నాయి. వాటిని అందుకునే ప్రయత్నం నిరంతరం సాగాలి. అందుకే కాలం చెల్లిన చట్టాలకు చరమగీతం పాడి కొత్త చట్టాలను స్వాగతించాలి. పెద్ద నిర్ణయాలు తీసుకోకుండా పెద్ద మార్పులు తీసుకురాలేం. అయిదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుంది " అని ప్రధాని మోడి అన్నారు. ప్రపంచంలో నైపుణ్యం ఉన్న మానవ వనరుల కొరత ఉందని, దానిని భారత్ పూరించాలని మోడి కోరారు.

## రాజ్‌ఘాట్ వద్ద నారా లోకేశ్..


### చంద్రబాబు అరెస్టుపై నిరసన



న్యూఢిల్లీ, : గత 5 రోజులుగా ఢిల్లీలోనే ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, మంగళవారం ఉదయాన్నే మహాత్మ గాంధీ సమాధి రాజ్‌ఘాట్ సందర్శించారు. ఆయనతో పాటు పార్టీ ఎంపీలు గల్లా జయదేవ్, కే. రామ్మోహన్ నాయుడు, కేశినేని శ్రీనివాస్ (నాని), కనకమేడల రవీంద్ర కుమార్, మాజీ ఎంపీలు కంభంపాటి రామ్మోహన్ రావు, మురళీ మోహన్, కొనకళ్ల నారాయణ, మాజీ మంత్రులు గంటా శ్రీనివాస్, కాల్వ శ్రీనివాసులు, అయ్యన్నపాత్రుడు, కళా వెంకటరావుతో పాటు పలువురు పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి ప్రదర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఎంపీ కొనకళ్ల నారాయణ.. చంద్రబాబు అరెస్టుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంటున్న పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని అన్నారు. తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, మంగళవారం కోర్టులో జరిగే వాదనల అనంతరం న్యాయం జరుగుతుందని భావిస్తున్నానని తెలిపారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని వెల్లడించారు. మరికొందరు ఎంపీలు, నేతలు మాట్లాడుతూ.. కేవలం కక్షసాధింపు కోసమే తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న అవినీతి మరకు చంద్రబాబు నాయుడుకు కూడా అంటించాలన్న ప్రయత్నం తప్పితే కేసులో అసలేమాత్రం వాస్తవం లేదని వ్యాఖ్యానించారు. మరోవైపు నారా లోకేశ్ కోసం కేంద్ర హోంమంత్రి అమిత్ షా అపాయింట్ కోరినట్టు తెలిసింది. ఈ మేరకు ఆదివారం జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌తో పాటు సోమ, మంగళవారాల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి చంద్రబాబు అరెస్టు అంశాన్ని తీసుకెళ్లి జోక్యం చేసుకోవాలని కోరినట్టు తెలిసింది.

## 2029లో అమల్లోకి..

# మహిళా రిజర్వేషన్ బిల్లు



న్యూఢిల్లీ : మూడు దశాబ్దాల పాటు స్తంభనగా ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుని కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. మధ్యాహ్నం ఈ బిల్లును కేంద్ర న్యాయశాఖా మంత్రి అర్జున్ రారు మేఘ్వాల్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. నేడు ఈ బిల్లుపై సభలో చర్చ జరగనుంది. అయితే ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత ఈ బిల్లుని లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై ప్రతిపక్షాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇదిలా ఉండగా ప్రతిపాదిత చట్టం ప్రకారం.. ఈ బిల్లు 2029లో అమల్లోకి రానుందని ప్రముఖ మీడియా ఛానెల్ ఎన్‌డిటివి పరిశీలనలో తేలింది.

ఎనడిటివి అంచనాల ప్రకారం.. బిల్లు చట్టంగా మారిన తర్వాత మొదటి డీలిమిటేషన్ లేదా నిజయోకవర్గాల పునర్నిర్మాణం తర్వాత మాత్రమే 33 శాతం రిజర్వేషన్ అమల్లోకి రానుంది. బహుశా 2027లో తదుపరి జనాభా గణన జరగనుంది. 2002లో సవరించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం.. 2026లో జనాభా గణన నిర్వహించాలి. ఆ తర్వాత 2031లో జనాభా గణన ఉంటుంది. వాస్తవానికి 2021లోనే జనాభా గణన జరగాల్సి ఉంది. కానీ కోవిడ్ వైరస్ వ్యాప్తి వల్ల అది ఆలస్యమైంది. తదుపరి జనాభా గణన 2027లో ఉండనుంది. అయితే తక్షణ డీలిమిటేసన్ ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి.

కాగా, మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టంగా మారిన తర్వాత 15 ఏళ్లపాటు అమల్లో ఉంటుంది. అయితే ఈ చట్ట కాలపరిమితిని పొడిగించుకోవచ్చు. అలాగే ప్రతి ఐదేళ్లకొకసారి జరిగే జనాభా లెక్కల ప్రకారం.. చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్య సీట్ల సంఖ్యలో కూడా మార్పులొస్తాయి. తాజాగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళలకు సీట్లను కేటాయించాలని పేర్కొంది. అయితే ఇది రాజ్యసభకు, రాష్ట్ర శాసనమండలికి వర్తించదు. 33 శాతం కోటాలో మూడవ వంతు సీట్లు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కేటాయించడం జరిగింది. ఈ బిల్లు 2010లో మన్మోహన్‌సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూపొందించిన మహిళా రిజర్వేషన్ బిల్లును పోలి ఉంది. ఆంగ్లో ఇండియన్ కమ్యూనిటీ కోసం తాజా బిల్లులో రెండు సవరణలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం తొలగించింది.

ప్రస్తుతం భారతదేశంలో పార్లమెంటు, శాసనసభలలో మహిళలు 14 శాతం మాత్రమే ఉన్నారు. ఇది ప్రపంచ సగటు కంటే చాలా తక్కువ.

## జనసేనకు మళ్లీ గాజు గ్లాసే...




న్యూఢిల్లీ: జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి గ్లాస్ గాజు గుర్తును కేటాయించింది. ఈ ఏడాది మే నెలలో కేంద్ర ఎన్నికల సంఘం ఆ పార్టీకి గాజు గ్లాసు గుర్తును తొలగించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా గుర్తును మళ్లీ కేటాయించింది. దీంతో ఎన్నికల సంఘానికి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కతజ్ఞతలు తెలిపారు. "జనసేన పార్టీకి ఎన్నికల గుర్తుగా మరోసారి గ్లాస్‌ను కేటాయించినందుకు ఎన్నికల సంఘానికి హదయపూర్వకంగా కృతజ్ఞతలు" అంటూ పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై

# ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వు!




అమరావతి: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. మంగళవారం మధ్యాహ్నం 12గంటల నుంచి దాదాపు ఐదు గంటల పాటు వాదనలు కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. ఐదుగురు న్యాయవాదులు ఈ కేసులో వాదనలు వినిపించారు. సుదీర్ఘంగా కొనసాగిన వాదనల్లో పలు కీలక అంశాలను న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ, అసలు ఈ కేసులో అవకతవకలు జరిగాయా? లేదా? డబ్బులు పోయాయని ఒకవైపు సీఐడీ ఆరోపిస్తున్నప్పటికీ.. **(మిగతా 2లో..)**


కొత్త రాజకీయ పార్టీ

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

ఆశయాల సాధన కొరకు త్వరలో ఏర్పాటు

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

ఆలోచించండి!
2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పత్తి
BC 41%, SC 20%, ST 9%, OC 30%
ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్
BC 27%, SC 15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమాజం కొరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు

SC ల మతస్వేచ్ఛకు మద్దతు :
ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలకు మద్దతిస్తే సభ్యులుగా చేరండి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా, MLC గా ఉండాలని సమర్థిస్తుంది

రిజర్వేషన్ సిస్టమ్ వలన బాధ పడుతున్న OC/FC లను ABCD లుగా విభజించాలి

ఆంధ్రప్రదేశ్ జనాభా లో 15% ఉన్న కాపులకు 15% రిజర్వేషన్స్ (రిప్రజెంటేషన్స్) ఇవ్వాలి

మండల్ కమీషన్ రిపోర్ట్స్ ను ఆచరించడం

సచార్ కమిటీ రికమెండేషన్స్ ఆచరించడం

సబ్ ప్లాన్ ఫండ్స్ సద్వినియోగం అయ్యేలా చెయ్యడం

కుల జనగణన జరిపించడం

వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి సమర్థిస్తూ బహుజన రాజ్యాధికార ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరుతున్నాం

https://membership.spendback.in/

ఈ ఆశయాలు సాధించడానికి 10 లక్షల సభ్యత్వంతో కొత్త పొలిటికల్ పార్టీ పెడుతున్నాం


రూ.10/- తో సభ్యులుగా చేరి మద్దతు ఇవ్వండి

బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి ఒక్కరికి ఆహ్వానం

డా. కటికల శివ భాగ్యరావు బహుజన్, IRS-vrs
నేషనల్ చైర్మన్

Contact No. 7660027683, 9160722537

# ఓటర్ల తొలగింపు పునఃపరిశీలన: కలెక్టర్ రాజబాబు




మచిలీపట్నం సెప్టెంబర్ 19 ప్రజాపాలన :జిల్లాలో ఓటర్ల తొలగింపు పునఃపరిశీలన కార్యక్రమం పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మచిలీపట్నంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 6-1-2022 నుండి తొలగించిన ఒక లక్ష 980 ఓట్లకు సంబంధించి పునః పరిశీలన పూర్తి చేసామని అన్నీ తొలగింపు కేసులకు సంబంధించి జారీ చేసిన నోటీసులు, బూత్ స్థాయి అధికారుల పరిశీలన నివేదికలు జాగ్రత్తగా దస్త్రాలలో భద్రపరిచామన్నారు.

భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తొలగింపు ప్రక్రియ పూర్తి చేశామన్నారు.

జిల్లాలో ఇరువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి 20,766 అనర్హులైన ఓటర్లపై ఫిర్యాదులందాయని వాటిని క్షుణ్ణంగా విచారించామని, అందులో 12,401 ఓటర్లు నిజమైనవిగా తేలిందన్నారు. మిగిలినవి మృతి చెందిన, వలస పోయిన ఒకటి కంటే ఎక్కువ నమోదైన ఓటర్లు ఉన్నారన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు అధికారుల( ఈఆర్వోల)స్థాయిలో పరిశీలన పూర్తయిందన్నారు. మచిలీపట్నం, పామర్రు నియోజకవర్గాల్లో కొంత పెండింగ్ ఉందని నోటీసు కాలం ఉన్నందున 5 రోజుల్లో అవి కూడా పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఫారం 6 , 7 క్లేయిముల పరిష్కారంలో గత సమావేశం కంటే ఈసారి పురోగతి సాధించామన్నారు. ఫారం 6 లో 39,723 క్లెయిములు రాగా అందులో 37,798 క్లేయిములు పరిష్కరించామని, ఇంకా 5 శాతం అనగా 1925 క్లెయిములు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఫారం 7 లో 26,660 క్లెయిములు రాగా 21,283 పరిష్కరించామని 20% అనగా 5,377 పెండింగులో ఉన్నాయన్నారు.

ఫారం 8లో 40,944 క్లెయిములు రాగా 37,111 క్లెయిములు పరిష్కరించామని ఇంకనూ 9 శాతం అనగా 3,833 పెండింగ్లో ఉన్నాయన్నారు. పెండింగ్లో ఉన్న క్లెయిములను కూడా త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఇంటింటి సర్వే కార్యక్రమం కొంత సమస్య ఉందని మచిలీపట్నం ఈఆర్ఓ కారణాలతో సెలవు పెట్టారన్నారు. మచిలీపట్నంలో మృతి చెందిన, వలస పోయిన, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్న ఓటర్ల సర్వే త్వరలో పూర్తి చేస్తామన్నారు

వ్యత్యాసాల పరిశీలనలో భాగంగా ఒక ఇంటిలో పదికి మించిన ఓటర్లకు సంబంధించి 4,556 ఇళ్లను పరిశీలించామని, 67,274 ఓటర్లను విచారించామని 11,876 మంది నుండి క్లెయిమ్ ఫారములు సేకరించి 11,320 ఈఆర్ఓ నెట్లో అప్డేట్ చేశామని, ఇంకను 556 ఫారములు అప్డేషన్ కోసం పెండింగ్లో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి ఈఆర్వోలు అందరూ అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వాటిపై చర్చించి పంపాలని సూచించామన్నారు. ఈనెల 22వ తేదీన జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఆ ప్రతిపాదనలపై చర్చించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి పంపడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం తహసిల్దార్ సురేష్, డిటి శ్యామ్ ,ఐటి నిపుణురాలు సుధా పాల్గొన్నారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వు!

(మొదటి పేజీ తరువాయి)

అసలు ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో ఆధారాలు చూకపపోవడం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఇప్పటికీ తెరిచే ఉండటం, వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను కోర్టుకు వివరించింది. ఎన్నికల వేళ కావాలనే కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పన అని, ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరఫు న్యాయవాదులు హరీశ్ సాల్వే, సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు.

మరోవైపు, అటు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు ప్రధానంగా షెల్ కంపెనీల ద్వారా నగదు వెళ్లిందని.. ఆ డబ్బంతా ఎక్కడికి వెళ్లిందో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాల్సి ఉందని బెంచ్ ముందు వాదనలు వినిపించారు. ఈ దశలో కోర్టులు కలుగజేసుకోరాదన్నారు. కార్పొరేషన్ సంబంధించి న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయాలని.. వాళ్లను సైతం చేర్చుకొనేందుకు మరో వారం రోజులు గడువు ఇవ్వాలని కోరారు. అన్ని వాదనలు బుధవారం వినిపించాలని ఒక దశలో బెంచ్ అనడంతో కౌంటర్ వాదనలు ఈరోజే వినిపించడంతో ఇరువైపుల వాదనలు ముగిశాయి. దీంతో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

## చదివిద్దాం.. చదువుకున్న సమాజాన్ని నిర్మిద్దాం..



చీరాల, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : చదువుకుందాం.., చదివిద్దాం.., చదువుకున్న సమాజాన్ని నిర్మిద్దాం.,అని డాక్టర్ హైమా సుబ్బా రావు, డాక్టర్ తాడివలస దేవరాజు లు పిలుపునిచ్చారు. చీరాల హైమా హాస్పిటల్ నందు, సంఘం ప్రకాశం జిల్లా నాయకులు డాక్టర్ సుబ్బా రావు, డాక్టర్ తాడివలస దేవరాజు లని కలసి, ఈ నెల 24న ఒంగోలు కాపు కళ్యాణ మండపం నందు, జరుగనున్న 200మంది నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు, మూడువేల రూపాయల స్కాలర్షిప్ల పంపిణీ, కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను, స్కాలర్షిప్ దరఖాస్తులని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హైమా సుబ్బారావు, డాక్టర్ తాడివలస దేవరాజ్ లు మాట్లాడుతూ, నాయీబ్రాహ్మణ విద్యార్థులు, విక లాంగులు, క్రీడాకారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రా హ్మణ ఉద్యోగ, సాంస్కృతిక సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా శాఖ వారు అందిస్తు న్న, స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, సంఘం అందిస్తున్న చేయూతను సద్వినియోగపరుచుకొని, ఉన్నతస్థాయికి ఎదగాలన్న ఆకాంక్ష ను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాదెండ్ల రాఘవ, పాతకమూరి మధుబాబు, అన్నవరపు వెంకటేశ్వర్లు, మార్కాపురం వెంకట రామారావు, పాతపాటి మధుబాబు, మద్దుపాటి వెంకట్రావు, సుబ్బారావు, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో యం.బి.ఎ విద్యార్థులకు బిజినెస్ ఎనలిటిక్స్ పై వర్క్‌షాపు




చీరాల, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో,యం.బి.ఎ.రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బిజినెస్ ఎనలిటిక్స్ పై, రెండు రోజుల వర్క్ షాపును నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావులు సంయుక్తంగా తెలిపారు. బిజినెస్ ఎనలిటిక్స్ పై రెండురోజుల వర్క్షాపు కార్యక్రమంలో, హైదరాబాద్ గీతమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ సి.హెచ్.శంకర్ పాల్గొన్నారని, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా యం.బి.ఎ.విభాగాధిపతి డాక్టర్.ఆర్.ఇమ్మానియేల్ మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా, విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొం దించుకొని, తద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. డాక్టర్.సి.హెచ్.శంకర్ మాట్లాడుతూ, యం.బి.ఎ విద్యార్థులు, బిజినెస్ ఎనలిటిక్స్ ను, అవగాహన చేసుకొని, ఆర్ ప్రోగ్రామ్ ద్వారా, వాటిని ఆచరణలో పెట్టినట్లైతే, అద్భుతమైన ఫలితాలను రాబట్టవచ్చు నని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిశ్రమల అవసరాలను బట్టి, బిజినెస్ ఎనలిటిక్స్ లోని అనేక అంశాలను, వ్యూహాలను అమలు పరిచిన ట్లైతే, పరిశ్రమలలో గణనీయమైన అభివృద్ధిని సాధించవచ్చున్నారు. యం.బి.ఎ విద్యార్థులకు, బిజినెస్ ఎనలిటిక్స్ పై, అవగాహన కల్పించి, ఆర్ ప్రోగ్రామ్ ద్వారా ప్రాక్టికల్స్ ను నిర్వహించి,వారికి తగిన సూచనలను,సలహాలను అందజేశారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. డాక్టర్ యస్.చాంద్ బాషా కన్వీనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో,యం.బి.ఎ.విభాగఅధ్యాపకులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయకులనే పూజించాలి




చీరాల, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : పర్యావరణ పరిరక్షణ కై మట్టి వినాయకులనే పూజించాలని, రోటరీ సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, నిరంతరం చేపడుతున్న సామా జిక సేవాకార్యక్రమాలలో భాగంగా, పర్యావరణ పరిరక్షణకై, ఉచితంగా మట్టి వినాయకుని ప్రతిమలు, వినాయక వ్రతకల్ప పుస్తకాలను పంపి ణీ చేశారు. చీరాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కన, చీమకుర్తి బాలకృష్ణ ఆయిల్ షాప్ ముందు, పర్యావరణ పరిరక్షణ కొరకు, మట్టి వినాయకుని పూజిద్దాం..,అనే నినాదంతో, 1000 మట్టి వినాయకుని ప్రతిమలు,1000 వ్రతకల్ప పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, కోశాధికారి పోలుదాసు రామకృష్ణ, ప్రముఖ సీనియర్న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్, ప్రోగ్రామ్ ఛైర్మన్స్ యస్.వి.స్వామి, అమరా వీరాంజనేయులు, లక్ష్మి ప్రతాప్, వలివేటి మురళీకృష్ణ, ముద్దన రఘుకుమార్, జి.వై.ప్రసాద్, రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లకు జీవితాంతం రుణపడి ఉంటాం



వేటపాలెం, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : చీరాల ఎమ్మెల్యే కరణంబలరామకృష్ణమూర్తి, వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణంవెంకటేష్ లకు, జీవితాంతం రుణపడి ఉంటామని, వైసిపి చీరాల-2 నూతన అధ్యక్షులు గుంటూరు మాధవరావు, వేటపాలెం మండలం నూతన అధ్యక్షు నిగా ఎంపికైన బొడ్డు సుబ్బారావు లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తిని, మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను ఘనంగా సన్మా నించి, తమను అధ్యక్షులుగా నియమించేందుకు సహకరించినందుకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి చీరాల-2, వేట పాలెంమండలం ల నూతనఅధ్యక్షులు గుంటూరు మాధవరావు, బొడ్డు సుబ్బారావు లు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి, ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందని, వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు అహర్నిశలు శ్రమిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. తమపై నమ్మకంతో, తమను వైఎస్సార్ సిపి చీరాల-2, వేటపాలెం మండల అధ్యక్షులుగా నియమించేందుకు, సహాయ సహకారాలు అందించిన బలరామ్, వెంకటేష్ లకు రుణపడి ఉంటామన్నారు. 2024 ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో కరణం వెంకటేష్ని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు, అంకితభావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే పార్టీని క్షేత్రస్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి, అహర్నిశలు శ్రమిస్తామని, తమ పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, తమ పదవులకి మరింత గౌరవం పెంచేలా, కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వేటపాలెం ఆర్.బి.కె చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, చీరాల మున్సిపల్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకర రావు, దేశాయిపేట మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, అక్కాయి పాలెం మాజీసర్పంచ్, సచివాలయ కన్వీనర్ జంగిలి వెంకటరామారావు, మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, మల్లి రామకృష్ణ, గుంటూరు వెంకట సుబ్బారావు, కాగిత ప్రకాష్, జిలుగు మస్తాన్, పృద్వి చంద్ర మోహన్, మంతు, హచ్ రమేష్, సుభాని, నాగయ్య తదితర చీరాల, వేటపాలెం పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సంస్థల సామాజిక సేవలు అభినందనీయం



చీరాల, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : సత్యసాయి సేవా సంస్థల సామాజిక సేవలు అభినందనీయమని, చీరాల ఎం.ఈ.ఓ.పుల్లెల సుబ్ర హ్మణ్యేశ్వరరావు ప్రశంసించారు. చీరాలలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో, ఎం.ఈ.వో పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సత్యసాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న, రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల వివరాలున్న గోడ పత్రికలని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎం.ఇ.ఓ. సుబ్ర హ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ, సత్యసాయి వారి సేవలు అభినందనీయమన్నారు. బాపట్ల జిల్లా సేవాదళ్ కో-ఆర్డినేటర్ ముంగర రాంబాబు మాట్లాడుతూ, సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో, రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు, ఈ నెల 26 నుండి 29 తేదీ వరకు జరుగుతాయ న్నారు. వ్యాసరచన లో డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకి, మానవత్వాన్ని పెంపొందించు విద్యావశ్యకత అనే అంశం పై, ఇంటర్మీడి యట్, పాలిటెక్నిక్ విద్యార్థులకి, ప్రకృతియే ఉత్తమ గురువు అనే అంశంపై, 8 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థు లకి, ఆచార్యదేవోభవ అనే అంశం పై పోటీలు ఉంటాయని వివరాలు వెల్లడించారు.వ్యాస రచన పోటీలు తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో అనుమతించ బడుతాయని, సమితి స్థాయి లో, జిల్లా స్థాయి లో, గెలుపొందిన మొదటి, రెండవ, మూడవ స్థానాలలో వున్న, విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి, బంగారు పతకం అందజేయబడునని, పూర్తి వివరాలకి 9949616919 నంబర్ లో సంప్రదించవచ్చున్నారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధి పవని భానుచంద్రమూర్తి, ఎంఈవో-2 సుధారాణి, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో చంద్రబాబు వెంటనే విడుదల కావాలని ప్రత్యేక పూజలు

**పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజక వర్గాల ఇంచార్జులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు.**



పర్చూరు, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : నియంత పై పోరు.., చంద్రన్న కోసం మేము సైతం.., అంటూ, పర్చూరు నియోజక వర్గ పరిధిలోని, మార్టూరు మండలం ఇసుకదర్శిలో, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు ఆధ్వర్యంలో, తెదేపా నేతలు భారీ ర్యాలీ, నిరసన ప్రదర్శన నిర్వహించారు.మార్టూరు ఏలూరి క్యాంప్ కార్యాలయం నుండి, ఇసుక దర్శి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వరకు, తెదేపా నేతలు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం చంద్రబాబు క్షేమంగా ఉండాలని, ఎలాంటి అపవాదు లేకుండా, కడిగిన ముత్యంలా, బయటకు వచ్చేలా ఆశీర్వదించమని, లక్ష్మీనరసింహస్వామిని వేడుకుంటూ, దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.నిరసన ప్రదర్శన, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు బిఎన్.విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, ఉమ్మడి ప్రకాశంజిల్లా తెదేపా నేతలు, పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 400 మందికి ఘనంగా సామూహిక శ్రీమంతాలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెక్టబర్. 19(.ప్రజాపాలన ప్రతినిధి.) : ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గంలో 400 మందికి ఘనంగా సామూహిక శ్రీమంతాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన..- నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐ.ఏ.ఎస్ .నరసరావుపేట నియోజకవర్గస్థాయిలో ఈ రోజు పట్టణంలోని స్థానిక ప్రకాష్ నగర్ లోని టౌన్ హాల్ లో పోషణ మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో సుమారు 400 మందికి సామూహిక శ్రీమంతాలు గర్భిణులకు పూలు, పండ్లు, గాజులు, పెట్టి శ్రీమంతాలు కార్యక్రమం నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ , ట్రైనింగ్ కలెక్టర్ కల్పశ్రీ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు చిరుధాన్యాలు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. గర్భిణీ బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు అనంతరం గర్భిణీ స్త్రీలకు భోజన వసతి కల్పించారు. పోషణ మాసోత్సవాలు కార్యక్రమాలను అనుసరించి అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకొని వారి సూచనల మేరకు పోషక ఆహారాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి అరుణ . ,ఏసీడీపీఓ మాణిక్యం , ఏపీవో, పలువురు సూపర్వైజర్, పలువురు ప్రజా ప్రతినిధులు స్థానిక అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళ అభిమానులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఎమ్మెల్యే రావి అధ్యర్యంలో 2500తో రిలే నిరహార దీక్షలు



గుడివాడ : టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గుడివాడ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో టిడిపి టిడిపి శ్రేణులు సుమారు 2500 మందితో భారీ నిరాహార దీక్ష చేపట్టారు. మంగళవారం గుడ్లల్లేరులో టిడిపి చంద్రబాబు అభిమానులు సంఘీభావ దీక్షలు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. చంద్రబాబుకు మద్దతుగా నిర్వహించిన సంతకాల సేకరణలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు, గుడివాడ, గుడివాడరూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు బాపయ్యచౌదరి, దింట్యాల రాంబాబు, వాసే మురళి, సన్యాసిరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాయన పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని ఆధ్వర్యంలో 2వ రోజు కోనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు



గుడివాడ : గుడివాడ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు 2వ రోజుకు కోనసాగుతున్నాయి. మంగళవారం 31వ వార్డు వైసిపి ఇన్చార్జి పిండి బాలు, భాగ్యశ్రీ దంపతులు ఉత్సవ పీఠలపై కూర్చొని స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు మండలి హనుమంతరావు నాయకులు కొంకితల ఆంజనేయప్రసాద్, చుండూరి శేఖర్, తదితరలు పాల్గొన్నారు.

## వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు



గుడివాడ : టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలని కోరుతూ టిడిపి నేత వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మంగళవారం సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. గుడ్లవల్లేరు మండలం వేమవరంలోని శ్రీ కొండలమ్మ వారి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం చర్చ్, మసీదుల్లో సర్వమత ప్రార్ధనలు వెనిగండ్ల రాము నిర్వహించారు. ఈ సర్వమత ప్రార్థనల్లో అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి), టిడిపి జనసేన నేతలు పాల్గొన్నారు.

## వ్యక్తి అత్మహత్యయత్నం నుండి కాపాడిన రూరల్ పోలీసులు



గుడివాడ : మంగళవారం గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్‌కు 102 ఫోను ద్వార ముదినేపల్లి నుండి కుందేటి లల్లిని అనే మహిళ కంట్రోల్ రూం నుండి ఫోన్ చేసి తన భర్త కుందేటి వీరాంజనేయులు రైల్వే ట్రాక్ నుండి చనిపోతానంటూ ఫోను చేసినట్లు తెలియజేసినట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మినరసింహమూర్తి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వెంటనే తమ సిబ్బందిని 2టీమ్‌లు పంపించి రూరల్ మండలంలోని గుంటకోడూరు దగ్గరలో రైల్వే ట్రాక్‌పై ఉన్న వీరాజ్యనేయులును గుర్తించి తాలుకా పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చి భార్యభర్తలను పింపించినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలు లల్లిని మాట్లాడుతూ కంట్రోల్ రూమ్‌కి కాల్ చేసిన అరగంటలో తన భర్తను వెతికి అతని ప్రాణాలు కాపాడినందుకు కుటుంబ సభ్యులు తాలూకా పోలీసులుకు, కృష్ణాజిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు.

# వంద గ్రామాలకు సాగునీరు, తాగునీరు

## ఆర్ధిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్








ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్ : నేడు డోన్ నియోజకవర్గంలో మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ పండుగ రోజు ఇంటికి వచ్చిన అల్లుడికి బహుమానం ఇచ్చి పంపుతాం కానీ పండుగ పూట మనకు బహుమానం ఇవ్వడానికి మన అన్న వచ్చారు. కరువు ప్రాంతం డోన్, పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో వర్షపాతం తక్కువ, రకరకాల కరువులతో శతాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రాంతం. డోన్ నియోజకవర్గం ఒక్క ఎకరా కూడా నీటి పారుదల లేని ప్రాంతం ఇంతవరకు. ఈ పరిస్థితుల్లో గత సీఎం చంద్రబాబు రెయిన్ గన్‌ల ద్వారా నీటిని కురిపిస్తానన్నాడు కానీ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 77 చెరువులు, వంద గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందిస్తున్నారు. రైతుల త్యాగం తెలిసిన ప్రభుత్వం ఇప్పుడు ఉంది. ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతుంది. గాజులదిన్నె ప్రాజెక్ట్ అనేక ప్రాంతాలకు నీరందించే ప్రాజెక్ట్. ఈ విజయం మీదే ఒక చెరువు కట్టాలంటే ఒక రాజుకు ఎన్నో గుణాలు ఉండాలంట ప్రజలు సుభిక్షంగా ఉండాలనే నమ్మకం మన జగన్మోహన్ రెడ్డి ది.రాయలు కట్టిన చెరువులు ఇక్కడ ఉన్నాయి. దశాబ్దం కింద ఒక్కగానొక్క కొడుకు రాష్ట్రానికి సేవ చేయాలని ముందుకొస్తే ధైర్యంగా పంపిన అమ్మ విజయమ్మను, జగన్మోహన్ రెడ్డిను ఎంత అభినందించినా తక్కువే .డోన్ మాత్రమే ఈ రాష్ట్రంలో ఏకైక మాడల్ నియోజకవర్గంగా ప్రకటించారు. ఈ రోజు తండ్రి కొడుకులు యాత్రలు చేస్తున్నారు ప్రతి ఊరికి వెళ్ళి అభివృద్ధి ఎక్కడ అంటూ పచ్చి అబద్దాలు చెప్తున్నారు ఒక్క డోన్ నియోజకవర్గంలోనే రోడ్ల విషయంలో జగన్మోహన్ రెడ్డి మనపై చూపిన అభిమానం వల్లే ఇదంతా జరిగింది .మా నియోజకవర్గంలో పిల్లలకు చక్కటి చదువులు కావాలని అడిగిన వెంటనే స్కూల్స్, జూనియర్ కాలేజ్‌లు, హాస్టల్స్ కు నిధులు కేటాయించి నిర్మాణం జరుగుతుంది. వేలాదిమంది పిల్లలు మంచి చదువులు చదువుచున్నారు అని డోన్ నియోజకవర్గంలో 300 కోట్లతో 130 పైగా గ్రామాలకు ఓవర్ హెడ్ ట్యాంక్‌లతో శుభ్రపరిచిన నీరు అందబోతుంది అని అన్నారు. అనేక క్షేత్రాలు, షాదీఖానాలు , పర్యాటక కేంద్రాలు డోన్‌లో అభివృద్ధి చేస్తున్నారని ఇవన్నీ చేసింది సీఎం జగన్మోహన్ రెడ్డి కాదాఅని అన్నారు .ప్రతిపక్ష నాయకుడు అవకతవకలు చేసి రూ. 370 కోట్లకు పైగా కుంభకోణం చేస్తే దానికి నిరాహర దీక్షలు, దానికి తోడ్పాటు గా మాట్లాడం ఎంత అన్యాయం అన్నారు .ఏపీ ప్రజలకు చైతన్యం లేదని పిరికివారమని అందుకే తను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పే వ్యక్తి వీరికి సపోర్ట్ చేస్తున్నారని విమర్శించారు. ఇదంతా ప్రజలకు తెలియజేసేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలకు వివరిస్తాం అని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.ఏపీలో ప్రతి పేదవాడికి ధన, మాన, ప్రాణ రక్షణ మన జగన్మోహన్ రెడ్డి ఇస్తున్నారని సీఎంకి ఒక విన్నపం చేస్తూ మా నియోజకవర్గంలో సూక్ష్మ సేదం ఇంకా ప్రోత్సహించాలని డోన్ పట్టణానికి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్, బేతంచెర్లలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు.

## చంద్రబాబు అరెస్టుతో కలత చెంది గుండె పోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త



గుడివాడ : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుతో గత కొంత కాలంగా కలత చెందిన టిడిపి కార్యకర్త చేబ్రోలు కోటేశ్వరరావు మంగళవారం గుడ్లవల్లేరు మండలంలో జరిగిన రిలే నిరహారదీక్షలో పాల్గొని వ్యక్తల ప్రసంగాలు వింటూ గుండెపోటుతో మరణించాడు. గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామానికి చెందిన చేబ్రోలు కోటేశ్వరరావు( 66) గుడ్లవల్లేరులో జరుగుతున్న రిలే నిరహార దీక్షలో పాల్గొని గుండెపోటుతో మరణించడం జరిగింది. వెంటనే కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతి వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అంగలూరు వెళ్ళి కుటుంబ సభ్యులను పర్మామరించారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటిలకు ఎంపికైన డా॥కెకెఆర్ గౌతమ్ విద్యార్థులు





గుడివాడ : ఇటివల నూజివీడులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14, 17 విభాగాలలో జరిగిన సెలక్షన్‌లో గుడివాడ డా॥కె.కె ఆర్ గౌతమ్ హైస్కూలు విద్యార్థులు జి.ప్రణతి, కె.కీర్తనచత్రియ, ఫస్ట్ స్టాండ్‌బైగా ఎ.దృతిలు ఎంపికైనట్లు మంగళవారం గౌతమ్ హైస్తూలు ప్రిన్సిపల్స్ సత్యరామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు జి.ప్రణతి, కీర్తనచత్రియ, ఎ.దృతిలను పలువురు అభినించారు. ఈ కార్యక్రమంలో కోచ్ మడక సత్యఅన్వేష్,

## నిరుపయోగంగా ట్రాఫిక్ సిగ్నల్స్

### పందిరికి ఊతంగా సిగ్నల్ స్తంభాలను వాడుకుంటున్న వ్యాపారులు






మచిలీపట్నం సెప్టెంబర్ 19 ప్రజాపాలన :మచిలీపట్నం నగరంలో పోలీసులు ఎంత ప్రతిష్టాత్మకంగా సిగ్నలింగ్ వ్యవస్థను ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేశారు. ఎంతో పటిష్టంగా ఇనుప స్తంభాలతో ఏర్పాటుచేసిన సిగ్నల్ వ్యవస్థ ప్రారంభం కాక పోవటంతో నీరపయోగంగా ఉన్న స్తంభాలను వ్యాపారస్తులు నీడ కోసం ఏర్పాటు చేసుకున్న పందిరికి ఊతంగా ఉపయోగించుకుంటున్నారు. లక్ష్మీ టాకీస్ సెంటర్లో చిరు వ్యాపారి సిగ్నల్ లైట్లు కోసం ఏర్పాటు చేసిన స్తంభానికి ఇంకో లైట్ ఏర్పాటుచేసి ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థకే కొత్త అర్దం చెప్పాడు .సిగ్నల్ లైట్లు రోడ్ పై వచ్చేవారికి కనిపించకుండా పందిరితో ఆక్రమించాడు. నాలుగో వార్డ్ సచివాలయం సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారస్తులు ఇష్ట రాజ్యంగా ప్రవర్తిస్తున్నారు.బందర్ నగరవాసులకు ట్రాఫిక్ రద్దీ నిర్వహణ కు ఏర్పాటు చేసిన సిగ్నల్ లైట్లు ప్రారంభానికి నోచుకో పోవటంతో రేవతి సెంటర్ లో ప్రముఖ హెూటల్ ముందు సిగ్నల్ స్తంభాలకి బ్యానర్లు కట్టి దశమిస్తున్నాయి. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థ నిరుపయోగంగా మారటం వాటిని బ్యానర్లకు, జండాలకు వాడుకుంటున్నారు.అధికారుల స్పందించి నగరవాసుల ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థను త్వరగా ప్రారంభించాలని సిగ్నల్ లైట్లు స్తంభాలకు బ్యానర్లు,జెండాలు కట్టకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ధనశక్తి అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 19:భీమిలి: బీచ్ రోడ్ లోని కాపులు దిబ్బడి పాలెం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ధనశక్తి ( దానా శక్తి). అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవం ఈ రోజు ఘనంగా జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్తలు వాసుపల్లి రాంబాబు, వాసుపల్లి అజయ్ ఎల్లాజీ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హెూమం, తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం ఏర్పాటుచేసి తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు శ్రీ సింధూర గణపతిగా స్వామి వారి దర్శనం



గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో మంగళవారం గణపతి నవరాత్రి మహెూత్సవాల భాగంగా రెండో రోజు శ్రీ సింధూర గణపతి అలంకారంలో భక్తులకు దర్శించనమిచారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణరావు, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, భారతి, రాధిక, తాత రజనీకుమారి, వేదపండితులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 20, సెప్టెంబరు 2023**

# మోదీ.. మహిళా బిల్లు పాసయ్యేదెప్పుడు?

పార్లమెంటు ప్రజాప్రతినిధుల వేదిక. ఇది ప్రజల ఎజెండాను చర్చించాలి. పాలకుల ఎజెండాను కాదు. సమాజంలో సగభాగం ఉన్నది మహిళలు. వారికి ప్రాతినిధ్యం తగినంత లేదు. సగానికి పైగా ఉన్నది బీసీలు వారికి కూడా తగినంత ప్రాతినిధ్యం లేదు. దీనికి పరిష్కారం ఈ రెండు వర్గాలకు రిజర్వేషన్ కల్పించడమే. సీఎం కేసీఆర్ లేఖలు ప్రాతిపదికగా మోదీ ప్రభుత్వం తక్షణం స్పందించాలి. ప్రజల ఎజెండాపై చర్చించాలి. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయడమే ప్రజాస్వామ్యం అన్నాడు అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్. ఆయన నిర్వచనం ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వానికైనా వర్తిస్తుంది. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించినప్పుడే అది ప్రజాస్వామ్యం అవుతుంది. లేకపోతే ఒక వర్గం మరో వర్గాన్ని పాలించినట్టు అవుతుంది. ఈ ప్రజాస్వామిక సూత్రంపై కట్టుబడి ఉన్నారు కాబట్టే బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్ని వర్గాల భాగస్వామ్యం కోసం పాటుపడుతున్నారు. అట్టడుగు వర్గాల కోసం ద్విముఖ వ్యూహంతో వ్యవహరిస్తున్నారు. ఒకటి బడుగుబలహీన (బీసీల)వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం. రెండవది సామాజిక బలహీనవర్గాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించడం. అలాగే చట్టసభల్లో మహిళలకు, బీసీలకు భాగస్వామ్యం కల్పించాలని ఇటీవల ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ లేఖలు రాయడాన్ని ఈ కోణంలోనే అర్థం చేసుకోవాలి. ఈ మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ చేత తీర్మానం చేయించారు. పార్లమెంటులో ఈ అంశాలపై పోరాడాలని ఎంపీలకు సూచించారు. తెలంగాణ సబ్బండవర్ణాల అభ్యున్నతికి దోహదం చేస్తుందని సీఎం కేసీఆర్ మొదటి నుంచి చెప్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే 2014 జూన్ 14న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలంటూ తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. చట్టసభలో ప్రాతినిధ్యం దక్కినప్పుడే సమ్మిళితాభివృద్ధి సాధ్యమవుతుందన్న కేసీఆర్ భావన దేశ రాజకీయ లోకానికి కనువిప్పు కలిగించాలి. మహిళలు, బీసీలతో సహా సమాజంలోని అన్ని వర్గాలు పరిపాలనలో భాగస్వాములు అయినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇందుకు ఇతర దేశాల్లోని అనుభవాలే సాక్ష్యం. సకల సంపద సృష్టి కర్తలైన గ్రామీణ కులవృత్తుల వారు, సబ్బండవర్ణాల వారు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కలిగి లేకపోవడమేమిటనే కేసీఆర్ ప్రశ్న ఆలోచింపదగినది. చట్టసభల్లో సీట్ల పెంపు ద్వారా మహిళా రిజర్వేషన్‌కు సానుకూలత ఏర్పరచాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించడం గమనార్హం. సీట్ల పెంపు వల్ల ఎవరికి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా పరిష్కారం లభిస్తున్నది. మహిళలు తమ రిజర్వేషన్ సాధించుకోవడానికి తాము ఉద్యమించాలనే భావన కవిత దేశవ్యాప్తంగా కలిగించారు. దీంతో కేంద్ర ప్రభుత్వంలో కదలిక రాకతప్పదు. సోనియా మొదలుకొని అన్ని పక్షాల మహిళా నాయకులంతా ముందుకు రావాలని కవిత పిలుపు ఇవ్వడం గమనార్హం. ఈ పిలుపు మహిళల రిజర్వేషన్‌కు బాట వేసింది. ఇది దేశ రాజకీయ చరిత్రలో అపూర్వమైన ఘట్టం. కవిత ఢిల్లీలో చేపట్టిన ధర్నా చరిత్రలో నిలిచిపోతుంది. మహిళా రిజర్వేషన్‌ను ఇంకా ఎంతో కాలం వాయిదా వేయలేమనే అభిప్రాయం ఇప్పటికే ఏర్పడింది. మహిళలు సమాజంలో సగభాగం ఉన్నారు. అవకాశం లభిస్తే తమ ప్రతిభా సామర్థ్యాలను రుజువు చేసుకుంటూనే ఉన్నారు. కానీ, చట్టసభల్లో మహిళలకు తగినంత ప్రాధాన్యం ఉండటం లేదు. అందువల్ల కనీసం మూడోవంతు రిజర్వేషన్ కల్పించినప్పుడే వారికి ప్రాతినిధ్యం లభిస్తుంది. మహిళలకు ప్రాతినిధ్యం పెరిగితే చట్టసభ చర్చలు మరింత అర్థవంతంగా జరుగుతాయి. ఇందుకు పార్లమెంటులో కవిత నిర్వహించిన పాత్రే ఉదాహరణ. బలహీనవర్గాల ప్రజలు కూడా తమ జనాభాతో పోలిస్తే తగినంత ప్రాతినిధ్యం చట్టసభల్లో కలిగిలేరు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అయినా బీసీల విషయంలో కాంగ్రెస్, బీజేపీలు చేసిందేమీ లేదు. కానీ, సీఎం కేసీఆర్ మాత్రం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు పోతున్నారు. మహిళలకు, బీసీలకు ప్రాతినిధ్యం కల్పించడం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. అందుకే సీఎం కేసీఆర్ రెండు అంశాలపై ప్రధాని మోదీకి లేఖలు రాశారు. తొమ్మిదేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ బీసీలు, మహిళల అభివృద్ధి కోసంఅనేక చర్యలు తీసుకున్నారు. గొల్లకుర్మ, మత్స్య కారులు వంటి ఒక్కో సామాజిక వర్గంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. గురుకులాలు పెట్టడమైనా, సర్కారుదవాఖానలను బలోపేతం చేయడమైనా అంతిమంగా ఈ బలహీనవర్గాలకులాభం చేకూర్చేవే. తెలంగాణలో బీసీలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నారు. కేంద్రం తోడ్పాటు లేకున్నా, సీఎం తన శక్తి కొద్దీ పాటుపడుతున్నారు. కేసీఆర్ అధికారం చేపట్టగానే, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీలతోసహా మొత్తం జనాభా స్థితిగతులపై వివరాలు సేకరించారు. వాటిని శాస్త్రీయంగా అధ్యయనం చేశారు. అహోరాత్రులు మేధోమథనం సాగించి బీసీల అభ్యున్నతికి వ్యూహ రచనలు చేశారు. కేసీఆర్ పాలనలో బీసీల్లో స్వాభిమానం బలపడింది. సాధికారత లభించింది. తొమ్మిదేండ్ల కాలంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే తెలంగాణ బీసీలు ఎంత అభివృద్ధి చెందారో తెలుస్తుంది. సోమవారం నుంచి ప్రధాని మోదీ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు తలపెట్టడంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. మోదీకి రహస్య ఎజెండా ఉన్నదని ఆందోళన వ్యక్తమవుతున్నది. పార్లమెంటు ప్రజల ప్రతినిధుల వేదిక. ఇది ప్రజల ఎజెండాను చర్చించాలి. పాలకుల ఎజెండాను కాదు. సమాజంలో సగభాగం ఉన్నది మహిళలు. వారికి ప్రాతినిధ్యం తగినంత లేదు. సగానికి పైగా ఉన్నది బీసీలు. వారికి కూడా తగినంత ప్రాతినిధ్యం లేదు. దీనికి పరిష్కారం ఈ రెండు వర్గాలకు రిజర్వేషన్ కల్పించడమే. సీఎం కేసీఆర్ లేఖల ప్రాతిపదికగా మోదీ ప్రభుత్వం తక్షణం స్పందించాలి. ప్రజల ఎజెండాపై చర్చించాలి. ఈ రెండు వర్గాలకు తక్షణం చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా రాజ్యాంగ సవరణ చేయాలి. ఇదే సందర్భంలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేసినట్టు చట్టసభల్లో సీట్ల సంఖ్యను పెంచాలి. తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను కూడా పెంచాలి.

# తెలంగాణ సాయుధ పోరాట లక్ష్యం మిగిలే వుంది...

సెప్టెంబరు 17న ప్రధాన రాజకీయ పార్టీలన్నీ సభలు, ఇతర కార్యక్రమాలు జరపడానికి సన్నద్ధం అవుతున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ రోజును జాతీయ సమైక్యదినంగా విస్తృతంగా వేడుకలు జరపాలని పిలుపు నిచ్చింది. విమోచన దినోత్సవం పేరుతో బిజెపి, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా బహిరంగసభను నిర్వహించనున్నది. కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే రోజు ఎన్నికల శంఖారావంగా భారీ సభ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నది. ఈ సభలో సోనియా గాంధీ తదితర నాయకులు పాల్గొంటారని ప్రకటించింది. ఈ పార్టీలు ఇంత హడావుడి చేయడం వెనక నైజాం ఫ్యూడల్ పాలన నుండి తెలంగాణకు విముక్తి జరిగిన సందర్భాన్ని నెమరు వేసుకోవడం కన్నా, రాబోయే శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న యావ ఎక్కువగా కనిపిస్తున్నది. అందుకే ఈ పార్టీలు ఎవరి రాజకీయ, ఎన్నికల అవసరాలకు తగినట్టు వారు సెప్టెంబరు 17 చారిత్రాత్మక సందర్భాన్ని వ్యాఖ్యానిస్తూ, వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులోను బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత ప్రజా పోరాటానికి మతం రంగు పులిమి దానిని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు చేసిన తిరుగుబాటుగా అబద్ధాలతో, వక్రీకరణతో చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. వీటికి భిన్నంగా కమ్యూనిస్టులు మాత్రమే నిజాం పాలన నుండి హైదరాబాద్ రాజ్య విముక్తి కోసం జరిగిన వీరోచిత రైతాంగ పోరాట వారసత్వాన్ని, వాస్తవాలను ప్రజల ముందుంచుతున్నారు. సెప్టెంబరు 17ను విలీన దినమని, విమోచన దినమని, నవాబు లొంగిపోయిన దినమని...ఎవరి దృక్పథాలను, అవసరాలను బట్టి వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వ్యాఖ్యానాలన్నింటిలో కొన్ని వాస్తవాలు ఉండవచ్చు. సెప్టెంబర్ 17న నైజాం సైన్యాలు యూనియన్ సైన్యాలకు లొంగిపోయాయి. హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం జేయడానికి నిజాం అంగీకరించాడు. ఆ రకంగా నిజాం పాలన నుండి హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగింది. ఈ వివరాలతో ఎవరికీ పేచీ ఉండదు. ఈ వివరాలు మాత్రమే ప్రస్తావించుకుంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గొప్పతనాన్ని మరుగుపరిచే ప్రయత్నమే అవుతుంది. ఇంకాస్త ముందుకుపోయి బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు సెప్టెంబర్ 17 ప్రత్యేకతను ఆసరా చేసుకుని చేస్తున్న దుష్ప్రచారాలు, వక్రీకరణలు తెలంగాణ రైతాంగ త్యాగాలను అవమానపరుస్తున్నాయి. హైదరాబాద్ సంస్థాన విలీనం లేక విమోచనతో గానీ ఏ మాత్రం సంబంధంలేని సంఘ్ పరివార్, దాని రాజకీయ సంస్థ అయిన బిజెపి 'విమోచన దినం' గురించి అదే పనిగా గొంతు చించుకుంటున్నాయి. సెప్టెంబర్ 17 గురించి వీరు చేస్తున్న హడావిడి జుగుప్స కలిగిస్తున్నది. ఎవరి నుండి ఎవరు విమోచన పొందారు? విమోచన ఉద్యమానికి పూనుకున్నవారెవరు? దానికి త్యాగాలు చేసినవారెవరు? అంటే గుటకలు మింగుతాయి. వారివద్ద ఒక్కటే సమాధానం ఉంటుంది. నిజాం నవాబు ముస్లిం కాబట్టి, సంస్థానంలోని ప్రజలు అత్యధికులు హిందువులు కాబట్టి, సెప్టెంబరు 17న నిజాం పాలన అంతమయినందున ముస్లిం రాజు నుండి హిందూ ప్రజలకు విమోచన జరిగినట్లు చెపుతున్నది. ఇది ఎంత చవకబారు వాదనో వేరే చెప్పనవసరం లేదు. ఆగస్టు 15 రోజును ఇంగ్లండు రాణి విక్టోరియా పాలన నుండి హిందూ ప్రజలు విమోచన పొందిన దినంగా ప్రకటిస్తే ఎంత వికృతంగా ఉంటుందో తెలంగాణ విమోచన గురించి బిజెపి వాదన కూడా అలాగే ఉంది. హైదరాబాద్ సంస్థానం కన్నా ముందే 1947 అక్టోబర్ 26న కాశ్మీర్ సంస్థానం దేశంలో విలీనమైంది.







కానీ బిజెపి కాశ్మీర్‌లో విమోచన సంబరాలను చేయదు. ఎందుకంటే అక్కడ హిందూ రాజు నుండి ముస్లిం ప్రజలు విమోచన పొందినట్లుగా చెప్పాల్సి వస్తుంది. కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన సమరశీల పోరాటం వలన ట్రావెన్‌కోర్ సంస్థానం 1947 జూన్ 30న యూనియన్‌లో విలీనమయ్యింది. బిజెపి భాష్యం ప్రకారం అయితే అక్కడ హిందూ రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంలో పాల్గొన్నారని చెప్పాలి. త్రిపుర సంస్థానం 1949 సెప్టెంబర్ 9న కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన సాయుధ పోరాటం ప్రభావంతో దేశంలో విలీనమైంది. అక్కడ గిరిజన రాజరికానికి వ్యతిరేకంగా గిరిజన ప్రజలు కమ్యూనిస్టుల నాయకత్వాన తిరుగుబాటు చేశారని చెప్పాలి. బిజెపి వీటి గురించి మాట్లాడదు. ఎందుకంటే మత వక్రీకరణలతో వ్యాఖ్యానించడం కుదరదు కాబట్టి.

నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి త్యాగాలు చేసినవారిలో హిందువులున్నారు. ముస్లింలున్నారు. అన్ని మతాల వారున్నారు. గ్రామీణ సమాజంలోని అన్ని కులాలు, వర్గాలవారున్నారు. అన్నిరకాల భాషలవారున్నారు. నిజాం ఫ్యూడల్ పాలన అన్యాయాలు, అక్రమాలు ఏ తరగతినీ వదిలిపెట్టలేదు. సామాజిక వ్యత్యాసాలన్నింటినీ మర్చిపోయి అందరూ ఐక్యంగా ప్రతిఘటించారు. ఈ ఐక్యతను సాధించడంలో దేశవ్యాపితంగా ప్రజ్వరిల్లిన స్వాతంత్ర్యోద్యమంతో ప్రభావితమైన జాతీయవాదులు, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు ముఖ్యపాత్రను పోషించారు. ఈ పోరాటంలో ఆర్ఎస్ఎస్ ఎక్కడా కనిపించదు. అది దేశంలో పెల్లుబికిన జాతీయోద్యమానికి దూరంగా ఉంది. బ్రిటిష్ ప్రభుత్వానికి బాసటగా నిలిచింది. దేశంలో ఉన్న సంస్థానాధీశులకు అండగా నిలిచింది. అటువంటి ఆర్ఎస్ఎస్ రాజరిక నిజాం వ్యతిరేక పోరాటంలో ఎక్కడా కనిపించకపోవడం యాదృచ్ఛికం కాదు. ఆనాడు కాంగ్రెస్ కూడా జమీందారీ, సంస్థానాధీశుల ప్రాంతాలలో ఉద్యమాలను నిరుత్సాహపరిచింది. కాంగ్రెస్ పాల్గొనకూడదని నిర్ణయించింది. అందుకే తెలంగాణ పోరాటంలో కాంగ్రెస్ చురుకుగా వ్యవహరించలేకపోయింది. ఒక రాజకీయ సంస్థగా కమ్యూనిస్టు పార్టీ, అలాగే మరికొన్ని అభ్యుదయ శక్తులు నైజాం ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాన్ని నిర్వహించాల్సి వచ్చింది. తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని, అశేష త్యాగాలు చేసి ఆ బాధ్యతను నిర్వర్తించింది. ఈ వీరోచిత పోరాట ఫలితమే సెప్టెంబరు 17న నిజాం లొంగుబాటైనా, హైదరాబాదు సంస్థానం విలీనమైనా!

కమ్యూనిస్టులను ఖాశీం రజ్వీ నిజాం రజాకార్ల కన్నా దుర్మార్గులుగా సంఘ్ పరివార్ శక్తులు చిత్రీకరిస్తాయి. వారికి రైతులు, కూలీలు, వృత్తిదారులు, దళితులు, మహిళలపై భూస్వాములు, వారి గూండాలు చేసే దౌర్జన్యాలు కనిపించవు. నిజాం ఫ్యూడల్ పాలనలో జమీందార్లు, జాగీరుదార్లు అత్యధికులు హిందువులేనన్న విషయాన్ని వారు చెప్పరు. ఫ్యూడల్ దోపిడీకి మతం రంగు అంటదు అని తెలిసినా, గమనించనట్టు నటిస్తారు. ఎందుకంటే ఫ్యూడల్ దోపిడీకి, అణచివేతకు వత్తాసు పలికే వీరు భూస్వాముల రక్షణకు మత వైషమ్యాలే సమర్థమైన సాధనమని నమ్ముతారు.

నైజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కాదు, ఆర్య సమాజం పోరాడిందని చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేసారు. ఆర్య సమాజ్ హైదరాబాద్ సంస్థానంలో మరాట్వాడా ప్రాంతాలలో ఎక్కువగా పనిచేసింది. శుద్ధి కార్యక్రమాలను, హిందూ మత హక్కుల కోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ హిందూ మత పునరుద్ధరణ కార్యక్రమాలను నిర్వహించింది. ముస్లిం మత చాందస శక్తులు కూడా రజాకార్ల మద్దతుతో చురుకుగా ఉండేవి. ఈ పరిస్థితి మత వైషమ్యాలకు దారి తీసేదిగా ఉండేది. సెప్టెంబర్ 17 అనంతరం ఈ వాతావరణం తీవ్ర మత ఘర్షణలకు దారితీసింది. సుందర్‌లాల్ కమిటీ నివేదిక ప్రకారం ఈ ఘర్షణల్లో 40 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆర్య సమాజ్ ఎప్పుడూ భూస్వాముల జోలికి పోలేదు. వెట్టిచాకిరీ గురించి, ఆడబాపలు, జోగినీ వ్యవస్థ గురించి మాట్లాడలేదు. హిందూ ముస్లిం వ్యత్యాసాన్నే ముందుకు తెచ్చింది. దీనికి పూర్తి భిన్నంగా తెలంగాణలో ప్రజలు కులమతాలతో నిమిత్తం లేకుండా ఐక్యమై ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడినందునే ఎటువంటి మత కలహాలు జరగలేదు. మారణకాండ లేదు. ఇప్పటికి కూడా ఆ మత సామరస్య వాతావరణం కొనసాగడానికి ఆ వారసత్వమే కారణం. అప్పుడు సృష్టించలేని వైషమ్యాలను ఇప్పుడు సృష్టించాలనే దురుద్దేశంతోనే సంఘ్ పరివార్ శక్తులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నది.

ఫ్యూడల్ నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను అంగీకరించడానికి బిఆర్ఎస్‌కుగాని, కాంగ్రెస్‌కుగాని ఇష్టం లేదు. అవి భూస్వాములకు వత్తాసునిచ్చే పార్టీలు. పోరాట కాలంలో గ్రామసీమలలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్‌దార్ల భూములు వేల ఎకరాలను తీసి రైతాంగానికి కమ్యూనిస్టులు పంచిపెట్టారు. కౌల్దార్ల బేదఖళ్ళను అరికట్టారు. వెట్టి చాకిరీని తుదముట్టించారు. ఆడబాపలు, దేవదాసీ వ్యవస్థలను తుదముట్టించారు. కులవివక్షను అడ్డుకున్నారు. ప్రజా ఉద్యమానికి భయపడి పట్టణాలకు పారిపోయిన భూస్వాములు టోపీలు మార్చి సెప్టెంబర్ 17 తర్వాత ధైర్యం తెచ్చుకుని, మిలిటరీ సహాయంతో రైతుల నుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గ్రామాలకు వచ్చారు. రైతాంగం సాధించుకున్న హక్కుల రక్షణ కోసం కమ్యూనిస్టులు 1951 దాకా ప్రతిఘటన కొనసాగించారు. వారి సహాయంతో రైతులు ప్రతిఘటించారు. బడా భూస్వాముల నుండి లక్షలాది ఎకరాలను కాపాడుకోగలిగారు. అటువంటి భూస్వామ్య శక్తులకు అండగా ఉండే పార్టీలకు ఈ పోరాటం నచ్చుతుందని చెప్పలేము. అందుకే ఈ పార్టీలు కమ్యూనిస్టుల పాత్రను గుర్తించడానికి నిరాకరిస్తాయి.

నైజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం ఆనాడు దేశవ్యాపితంగా ప్రారంభమైన పోరాటాల వెల్లువలో అగ్రభాగాన ఉన్నది. ముఖ్యంగా పున్నప్రవాయలార్, తెభాగా, వర్లీ, త్రిపుర పోరాటాలు ఈ కోవలోకి వస్తాయి. వీటన్నింటిలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన పాత్ర పోషించింది. ఈ పోరాటాలు, సంస్థానాలన్నీ దేశంలో విలీనం కావాల్సిన భూమికను సృష్టించాయి. భూ సమస్యను, సమాఖ్య రూపం అవసరాన్ని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, కౌల్దారీ రక్షణ చర్యల అవసరాన్ని రాజకీయ ఎజెండాలోకి తెచ్చాయి. ఇటువంటి ముఖ్యపాత్ర కమ్యూనిస్టు పార్టీ పోషించినందునే దేశంలో మొదట జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కమ్యూనిస్టులకు బ్రహ్మరథం పట్టారు. అత్యధిక మెజార్టీలతో ప్రజాప్రతినిధులుగా గెలిపించారు. తెలంగాణలో సైతం అత్యధిక స్థానాలు కమ్యూనిస్టులు పోటీ చేసిన పిడిఎఫ్‌కు దక్కడం యాదృచ్ఛికం కాదు. కమ్యూనిస్టుల గురించి అవాకులు చవాకులు మాట్లాడేవారు, ఇప్పుడు సెప్టెంబర్ 17 వారసత్వం గురించి వెంపర్లాడుతున్న పార్టీలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవడం మంచిది.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నైజాం ఫ్యూడల్ పాలన అంతమొందించి యూనియన్‌లో విలీనం కావడంలో ముఖ్య పాత్ర నిర్వహించి పాక్షిక విజయాన్ని సాధించింది. రైతాంగం పొందిన భూమి అత్యధికం తిరిగి భూస్వాముల స్వాధీనం కాకుండా నిరోధించగలిగింది. అయితే భూస్వామ్య వ్యవస్థ కూకటివేళ్ళతో పెకలించివేయాలన్న లక్ష్యం తెలంగాణ లోను, దేశంలో ఇంకా మిగిలే ఉంది.

# ఇదీ, నేటి దేశభక్తి !

సొంత సంపద పెంచుమన్నా
మంచిగా జనాలతో మాట్లాడమన్నా
శుష్క వాగ్దానాలు చెప్పవోయ్
శూన్య ఆచరణ చెప్పబోకోయ్
కొంగ మాటలు చెప్పి,
ఓట్లు పొర్లే దారిలో నువ్వు అడుగు వేయవలెనోయ్
దండిగా దోచిపెడితే
అగ్ర సింహాసనం నీదేనోయ్
దారిద్ర్య దిగువున మనుషులుంటేనే
ఏలికల జాతి బాగుపడునోయ్ ?
సర్దుకొని సంపదలెల్ల దోచుకుని
పరదేశాలకు తరలింపవోయ్

అన్ని దేశాల్లో మన సొమ్మే కుమ్మవలనోయి
విదేశీ సరుకులు ఇచ్చట తెగ నమ్మవలనోయి

డబ్బు దోచిపెట్టె నాయకుల చెంతకే
పదవి, ప్రతిఫలాలు చేరునోయ్

వెనుక చేసిన ఘనము లేదోయ్
వ్యక్తిగతము కొంచమేనోయ్
మందు తాగి నువ్వు చిందులెయ్యవోయ్
వినాయకుల వెనుక బలమ దేనోయ్
జనాభిమానము నాకు కద్దని
ఒట్టి గొప్పలే చెప్పవలనోయి
పూని ఏదైనా సొంతమేల్
చూసుకొను వాడే ఘనుడోయ్
స్వలాభమే నంతా చూసుకొని
పొరుగు వాడికి హామీలివ్వవలెనోయ్
దేశమంటే ప్రగతి కాదోయ్
దేశమంతా మా మనుషులే యేలవలెనోయ్

మతములెన్నివున్నా నేమినోయ్



స్వమతస్తులే అధికారము నందు నుండవలెనోయ్,

స్వజాతి నన్నది పెరిగి
లోకమంతా వెలగవలనోయ్ !

**– డాక్టర్ జీవీఎస్ జయపాలరావు**

# చంద్రన్న కోసం మేము సైతం అంటూ మార్టూరులో భారీ ర్యాలీ

## ఇసుక దర్శి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు

## చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని పూజలు

## నియంత పై రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట

## వైసీపీని ప్రజలే తరిమి తరిమి కొడతారన్న టిడిపి ఎమ్మెల్యేలు ఏలూరి,డోలా

## ప్రదర్శనలో పాల్గొన్న ఉమ్మడి ప్రకాశం నేతలు నూకసాని, బిఎన్, కొండయ్య,అశోక్ రెడ్డి, ఎరీక్షన్ బాబు, ఇంటూరి




పర్చూరు, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : అధినేత చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని, చంద్రన్న కోసం మేము సైతం అంటూ, ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయం వద్ద, బాబుతో నేను అంటూ చిత్రపటాల ను నేతలు ప్రదర్శించారు. అనంతరం అక్కడ నుంచి భారీ ప్రదర్శనగా బయలుదేరి, జై తెలుగు దేశం.. జై జై .....తెలుగు దేశం.., జై చంద్రబాబు...., జై జై చంద్రబాబు...,జోహార్ ఎన్టీఆర్ అంటూ, నినదిస్తూ, ఇసుక దర్శి చేరుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు బిఎన్ విజయ్ కుమార్, గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అశోక్ రెడ్డి, చీరాల నియోజక వర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య, యర్రగొండ పాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు,కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు లు కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మచ్చ లేని చంద్రుడు, చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని, అపవాదులన్నీ తొలగిపోవాలని, దేవుని ప్రార్థించారు. వేద పండితులు, చంద్రబాబు పేరు తో, ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, భగవంతుని ఆశీస్సులు కోసం, చంద్రబాబు ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలని పూజలు నిర్వహించామన్నారు. మచ్చలేని చంద్రబాబుపై, వైసీపీ ప్రభుత్వం కక్ష గట్టి, కుట్రలకు పాల్పడిందన్నారు. 42 ఏళ్లు రాష్ట్రం కోసం అనేక సేవలందించిన వ్యక్తికి, ఇలాంటి పరిస్థితిరావడం దుర్మార్గమన్నారు. ఆయనకు మరింత శక్తి ప్రసాదించాలని కోరు కుంటున్నాం, జైలు నుంచి నిర్దోషిగా విడుదల అవుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. లక్షలాది మంది కార్యకర్తలు, ఐదు కోట్ల మంది ప్రజ ల దీవెనలు, చంద్రబాబుకు ఉ న్నాయన్నారు. వైసిపి ప్రభు త్వం కొత్త సంప్రదాయాన్ని తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఎలాంటి ఆధారం లేకుం డా కేసులు పెట్టొచ్చనే దుష్ట సంప్రదాయాన్ని అమలు చేస్తుందన్నారు. 18 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి , 45 వేల కోట్ల అవినీతి అక్రమాలు జరి గాయని, సీబీఐ నిర్ధారించిన వ్యక్తి, 10 సీబీఐ, ఏడు ఈడి కేసులు, ఇతర 20 కేసులు, 17 చార్జిషీట్లో ఎ1 ముద్దాయిగా ఉన్న వ్యక్తి , పదేళ్లుగా బెయిల్ మీద ఉండి ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదు, ప్రాజెక్ట్ లేదు, ఒక పరిశ్రమ లేదు, ఉద్యోగం లేదు, ఇచ్చిన మాట నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర మొత్తం అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. అడ్మినిస్ట్రేషన్ లేదు, స్వలా భం కోసం సొంత ఆస్తులు కూడగట్టుకోవడం కోసం, రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం దగ్గర నుండి, ఇసుక, గంజాయి, డ్రగ్స్ మాఫియా, ప్రభుత్వ కనుసన్నల్లో కొనసాగుతుందన్నారు. ప్రతి రూపాయి తాడేపల్లి ప్యాలెస్ కి వెళుతుందన్నారు. నియోజకవర్గాల్లో ఉండే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోలు బొమ్మల్లాగా తయారయ్యారన్నారు. ఇకనైనా వారందరూ మంచి మనసుతో ఆలోచించాలని, ఈ రాష్ట్రం ఏదైనా అభి వృద్ధి చెందింది అంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అన్నారు.ఒక పద్ధతి, ప్రణాళిక ప్రకారం శాంతియుత వాతావరణంలో, ప్రజలందరూ సుఖ,సంతోషాలతో, పేదరికం లేని సమాజంలో ఉండాలని, కోరుకున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. భావి తరాలకు మంచి వాతావరణంలో, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, జీవన ప్రమాణాల పెంచాలని, ఆశించిన వ్యక్తికి ఇలా జరగడం... బాధాకరం అన్నారు. ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, ఖచ్చితంగా రెట్టించిన ఉత్సాహంతో, రాష్ట్రఅభివృద్ధికి పని చేస్తారన్నారు. కొండేపి శాసనసభ్యులు డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి అరాచక ప్రభుత్వంలో, అరెస్ట్ చేసిన తర్వాత ఆధారాల కోసం, ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ అనేది అవాస్తవం అన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో, చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని హెచ్చరించారు. వైసీపీని రాష్ట్రం నుండి, ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. చంద్ర బాబు క్షేమంగా ఉండాలని, ఎలాంటి అపనింద లేకుండా, బయటకు రావాలని పూజలు చేసామన్నారు. న్యాయం గెలుస్తుందని, ధర్మం జయి స్తుందన్న ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఒంగోలు పార్ల మెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ, తెలు గుదేశం పార్టీపై కక్షగట్టి, వైసిపి అక్రమాలకు పాల్పడుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్తారని, ప్రజా క్షేత్రంలో వైసిపికి ఓటమి తప్పదన్నారు. చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని పూజలు నిర్వహించామన్నారు. బిఎన్ విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, ఎం.ఎం. కొండయ్య, ఎరిక్ష న్ బాబు, ఇంటూరి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ, చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులు పటాపంచలవుతాయన్నారు. ఒక నిబద్ధత, అనుభ వం కలిగిన చంద్రబాబు, రాష్ట్ర అభి వృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక, వైసీపీ పెద్దలు కుట్రలకు పాల్పడి, చంద్రబాబు ను జైలుకు పంపారన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని , చంద్రబాబు సీఎం కావడం తథ్యమన్నారు. ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో, వైసిపికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం బాబుతోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలంతా నమ్ముతున్నా రని, బాబు కోసం మేము సైతం అంటూ, జనం మద్దతు పలుకుతున్నారని గుర్తు చేశారు.

## ప్రజా ఉద్యమాల పైన పోలీసులు ఉక్కుపాదం మోపడం తగదు



చిత్తూరు జిల్లా, సెప్టెంబర్ 19 ( ప్రజాపాలన న్యూస్): జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా వ్యాప్తంగా చేస్తున్నటువంటి నిరసన దీక్షలను పోలీసులు ఉక్కు పాదంతో అణచివేస్తున్నారు. ప్రజానాయకుల పైన, రాష్ట్ర కమిటీ నాయకులు పైన , జిల్లా కమిటీ మరియు మండల కమిటీ నాయకుల పైన,పోలీసులు వేధింపులు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా హౌస్ అరెస్ట్ ల పేరుతో గృహనిర్బంధాలు, ప్రాథమిక సమాచారం లేకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం, పౌరులకు ఉన్నటువంటి ప్రాథమిక హక్కులను కాలరాస్తూ.. ఇంటి దగ్గరికి వచ్చి బయటకు వెళ్ళనీయకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు. రోజువారి పనులు చేసుకోవడానికి కూడా తీవ్ర ఆటంకాన్ని కలిగిస్తున్నారు. ముఖ్యంగా శాంతియుతంగా ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా నిరసనదీక్షలు చేస్తుంటే దీక్షా శిబిరాలకు అనుమతి ఇవ్వకుండా, ప్రైవేట్ స్థలంలో చేసుకోమనేసి హుకుంజారి చేస్తున్నారు. పైగా దీక్ష ప్రైవేట్ దీక్షా శిబిరాల వద్ద కూడా కనీసం మైక్ ని వాడకుండా ఇబ్బంది పెట్టి, వేధింపులు గురి చేస్తూ... ఎమర్జెన్సీని తలపించే విధంగా భయభ్రాంతులను గురి చేస్తున్నారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు గారి యొక్క అరెస్టు ను కండిస్తూ, నిరసిస్తూ చేస్తున్నటువంటి ఉద్యమాలకు %జూ% ప్రభుత్వము, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, భయపడి వచ్చే సాధారణ ఎన్నికల్లో ఓడిపోతామని గ్రహించి ఇటు దర్యాప్తు సంస్థలను పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను అనచి వేయడం సిగ్గుచేటు ఈ సందర్భంగా చిత్తూరు టిడిపి నాయకులు మాట్లాడుతూ రాజమండ్రిలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారికి కనీస సౌకర్యాలు లేకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు అని అన్నారు. ఆయన యొక్క ఆరోగ్యం పైన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజు నారా చంద్రబాబునాయుడు యొక్క ఆరోగ్యం పైన హెల్త్ బులిటేన్ విడుదల చేయాలని అన్నారు. ఈ పత్రికా సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ ధరణి ప్రకాష్, తవణంపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఎక్కడున్నా ప్రజల బాగోగుల గురించి ఆలోచిస్తారు



తిరుపతి జిల్లా, చంద్రగిరి, సెప్టెంబర్ 19 ( ప్రజాపాలన న్యూస్): చంద్రబాబు నాయుడు ఎక్కడున్నా ప్రజల బాగోగులను గురించే ఆలోచిస్తూ ఉంటారని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర అధినాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు చంద్రగిరి టవర్ క్లాక్ సమీపంలో 6 వ రోజైన మంగళవారం చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు రిలే నిరాహారదీక్ష కొనసాగించారు. చంద్రగిరి మండల టిడిపి శ్రేణులకు పులివర్తి నాని సంఘీభావం తెలుపుతూ సాయంకాలం వరకు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు . దీక్షకు మాజీ మంత్రి పరసారత్నం తిరుచానూరు సీనియర్ నాయకులు సి ఆర్ రాజన్ జనసేన నుంచి పలువురు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు లక్షల ఎనబై మూడు వేల మందికి శిక్షణ ఇచ్చి 85 వేల మంది పేద కుటుంబాల నిరుద్యోగుల కు ఉపాధి కల్పించారని చెప్పారు. ఏ తప్పు చేయక పోయినా, ఎలాంటి అవినీతికి తావులేని విధంగా పాలన అందించినా దుర్బుద్ధితో, రాజకీయ కక్షతో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందంటూ నీలి మీడియా ద్వారా బురద జల్లి ,కనీసం ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో నోటీస్ కూడా ఇవ్వకుండా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న జాతీయ స్థాయి నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం దారుణమన్నారు. దీనిని ప్రపంచమంతా ముక్తకంఠం తో ఖండిస్తున్నారని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ఒరిస్సా రాష్ట్రాలలోనే కాక వివిధ విదేశాల్లో కూడా వూహించని రీతిలో చంద్రబాబు నాయుడు కి సంఘీభావంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తు న్నట్లు గుర్తు చేశారు. 2014లో కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో 16,500 కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అమరావతి రాజధానిలో సచివాలయం, శాసన సభ, హైకోర్టు, రోడ్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉద్యోగస్తుల క్వార్టర్లు తదితర అన్ని మౌలిక వసతులు దాదాపు మూడొంతులు పూర్తి చేశారని, అలాగే 72 శాతం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేశారని చెప్పారు. మాజీమంత్రి పరసారత్నం మాట్లాడుతూ అపారమైన తన తెలివితేటలతో రాష్ట్ర అభివృద్ధిని పరుగులు తీయించిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని వివరించారు. అలాంటి వ్యక్తిని సహేతుకమైన కారణాలు లేకుండా అరెస్టు చేసి విచారణ పేరుతో గంటల గంటలు వేధించడం, జైల్లో పెట్టి పైశాచికంగా ఆనందించడం రాక్షస చర్య అని మండిపడ్డారు. అభివృద్ధి కోరుకునే చంద్రబాబుకు కులాలు ఆపాదించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకి రోల్ మోడల్ గా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రాన్ని తయారు చేశారని, అభివృద్ధి అంటే ఏంటో చూపించారని తెలిపారు. సిఆర్ రాజన్ మాట్లాడుతూ కోర్టులో జడ్జిమెంట్ రాకముందే దుర్మార్గపు ఆలోచనలతో రాజమండ్రి వెళ్లటానికి రెండు జట్ల కాన్వాయ్ వాహనాలను ఏర్పాటు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతో ఎలాంటి తప్పు చేయక పోయినా పక్కా ప్రణాళికతో ఇరికించారని, ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితులు ఎక్కడా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలలో ఈ సన్నాసి కేసులు నిలువవని చంద్రబాబుని విడుదల చేసేంతవరకు పోరాడు దామని పిలుపునిచ్చారు.

ప్రపంచం మొత్తం మీద ఎన్టీఆర్ నీ దేవుడు లాగా పూజిస్తామని, చంద్రబాబు నాయుడు అంటే చాలా అభిమానం అని దేశస్థాయి లో ఆయన గొప్ప నాయకుడని అలాంటి వ్యక్తిని అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని, దీనికి కారకుడైన సైకో జగన్ ని రాబోయే ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ఈ క్రమంలోనే పలువురు చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ జగన్ సైకో విధానాలను విమర్శిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, యువత కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీ కి రైల్వే కోడూరు అసెంబ్లీ కి డి. నాగేంద్ర బాబు, జయప్రకాశ్ నారాయణ





విజయవాడ 19 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి డి. నాగేంద్ర బాబు, అడ్వకేట్ ని రైల్వే కోడూరు అసెంబ్లీ అధ్యక్షులుగా, కార్యదర్శి గా జయప్రకాశ్ నారాయణ ని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఏ బలరాం నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన డి. నాగేంద్ర బాబు మరియు జయప్రకాశ్ నారాయణ కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్సర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా డి. నాగేంద్ర బాబు మరియు జయప్రకాశ్ నారాయణ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నందలూరు బస్టాండ్ లో సులబ్ కాంప్లెక్స్ ప్రారంభం



రాజంపేట/నందలూరు :ప్రజాపాలన : ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం లభించింది. అనేక సంవత్సరాలుగా మహిళలు ప్రయాణికులు పడుతున్న కష్టాలకు నేటితో తెరపడింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే మహిళలు ప్రయాణికు లు టాయిలెట్లు లేక తీవ్ర అవస్థలు పడేవారు. విషయాన్ని గమనించిన నందలూరు ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి శాసనసభ్యులు మేడ మల్లికార్జున రేడ్డిలు నందలూరు బస్టాండ్ లో టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ ను ఆదేశించారు. వారి ఆదేశాలకు అనుగుణంగా వైకాపా యువ నాయకుడు జీకే కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ గుణ యాదవ్ ఆధ్వర్యంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ పర్యవేక్షణలో లక్షలాది రూపాయలు వెచ్చించి అధునాతన సౌకర్యాలతో మహిళలు, పురుషులకు వేరువేరుగా టాయిలెట్ నిర్మాణం నందలూరు బస్టాండ్ లో పూర్తి చేయడం జరిగింది. సోమవారం టాయిలెట్లను ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి,జడ్పిటిసి ఉషా సుబ్బారెడ్డి, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ఎంపిటిసి పునగాని వెంకటసుబ్బమ్మలు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి నీ ప్రజా ప్రతినిధులను పునగానీ యాదవ్ ఆధ్వర్యంలో గజమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అమీర్, వైకాపా నాయకులు మోహన్ రెడ్డి, మట్టి బాబు, అక్కి వెంకటరమణ, అఖిల్, చలపతి, మునివర్ భాష, సర్పంచులు విజయ్, మైనుద్దీన్, వార్డు సభ్యులు శంకర, నాగేంద్ర, సుబ్బ నరసయ్య, రాజా, ఎముక దుర్గయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలపై జనసేన నాయకులు ఫైర్

### రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముకరం చంద్




రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి :జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలపై సోమవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ నేతలు జోగి రమేష్ అంబటి రాంబాబు కొరముట్ల శ్రీనివాసులు రోజా గారిపై ధ్వజమెత్తారు. రోజా నీకు నగిరి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో సీటు వస్తాదో రాదో కూడా తెలియని నీకు మా అధ్యక్షులు అయినటువంటి పవన్ కళ్యాణ్ ను మాట్లాడే అర్హత స్థాయి నీకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు .అలాగే వైసిపి నేతలు కొరముట్ల శ్రీనివాసులును, అంబటి రాంబాబును, జోక్ రమేష్ గార్లకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారిపై విమర్శించే స్థాయి అర్హత లేదని మీరంతా మీ బతుకంతా అని ఫైర్ అయ్యారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య ,జనసేన నాయకులు భాస్కర పంతులు, వెంకటయ్య, రామాశ్రీనివాస్,గోపి, చౌడయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## 144 సెక్షన్ అమల్లో ఉంది అనుమతులు లేకుండా ధర్నాలు చేస్తే అరెస్టులు తప్పవు: ఏసిపి జనార్ధన్ నాయుడు, సీఐ హనీష్



నందిగామ సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధిడివిజ న్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ 144 సీఆర్పీసీ అమ లులో ఉన్నందున ఎటువంటి సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు పాదయాత్రలకు నిరసనలకు అను మతులు లేవని ప్రజలు గమనించాలని ఏసీపీ జనార్ద న్ నాయుడు సీఐ హనీష్ పత్రికా ముఖంగా తెలియ జేశారుముందస్తు అనుమతులు లేకుండా ధర్నాల్లో ని రసనలలో పాదయాత్రలలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తా మ ని వారు అన్నారువిద్యార్థులు కూడా నిరసనలలో పా ల్గొంటే వారి భవిష్యత్తు కూడా పాడవుతుంది నిరస న ల్లో పాల్గొంటే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీ సుకుని కేసులు నమోదు చేస్తామన్నారు

## టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు కు నిరసనగా ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, సోదరులు దీక్ష



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి.): టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షన నిర్వహించారు.నరసరావుపేటలో 7వ రోజుకి చేరుకున్న తెదేపా నాయకుల రిలే నిరాహారదీక్ష. నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో సాగుతున్న రిలే నిరాహారదీక్ష కార్యక్రమం.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టు కు నిరసనగా ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, సోదరులు దీక్షలో పాల్గొన్నారు.దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రముఖ నాయకులు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు %ాజ% సెల్,%ాు% సెల్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ మహొత్సవములు



కారంపూడి.. సెప్టెంబర్19... ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లోని ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా చలవ పందిళ్లలో గణేష్ మహొత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి గణేష్ ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో మొదలై ఉదయం 10 గంటలకు గణపతి హొమం సాయంత్రం 10 సంవత్సరాల లోపు పిల్లలకు ఫ్యాషన్ షో మరియు ఆడవాళ్ళకి ప్రత్యేక గేమ్స్ గేమ్స్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ పురం మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



ప్రజా పాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ఆర్ పురం మండలంలో వాడ వాడల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వినాయక చవితి పురస్కరించుకొని ఉడమలకుర్తి సర్పంచ్ చిట్టి పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో వినాయక విగ్రహాలను అందించారు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అన్ని కుటుంబాల్లో సంతోషాలు వెదజల్లుతున్నయని అన్నారు.నారాయణస్వామి సహకారంతో గ్రామాలను అభివృద్ధి సాధిస్తామన్నారు. గ్రామాల్లో తుంగ మిట్ట గ్రామంలో స్వామివారికి సమర్పించి నిర్వహించారు . ఈ కార్యక్రమానికి నాయకులు మహేష్ నాగరత్నం బుడగయ్య గుండు మని,నరసయ్య, మునస్వామి ,సుబ్రహ్మణ్యం శివలింగం, బాసయ్య, చెంగయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే విజయం: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు సెప్టెంబర్ 19 ప్రజాపాలన ప్రతినిధి మం డల గృహ సారథులు బూత్ ఏజెంట్లు సచివాలయ కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు అరుణ్ కుమార్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి పరిశీలకునిగా కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి) విచ్చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూరానున్న ఎన్ని కల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల న కు ప్రజలు బ్రహ్మరథం పట్టబోతున్నారన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు ఓటర్ లిస్ట్ లపై పూర్తి పట్టు సాధించి, క్షేత్ర స్థాయిలో ఓటర్ లిస్టులను పరిశీలించాలన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మళ్లీ వై సీపీజే విజయం అని ధీమా వ్యక్తం చేశారువైయస్ జ గన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచింది.. పథకాల అమలులోరాష్ట్ర అభివృద్ధిలో ప్రపంచ మానవ అభి వృద్ధి సూచికలకు అనుగుణంగా సాగుతున్న పాలన అన్నారు మహిళలకు పెద్దపీట వేసి.. వారి జీవితాల్లో వెలుగులు నింపేలా.. సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నామినేటెడ్ పోస్టులలో రాజ్యాంగబద్ధ పద వులలో సగభాగం మహిళలకు అమలు చేసిన ఘన త వైయస్ జగన్ మోహన్ రెడ్డిదన్నారు ఈకార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సత్ఫలితాలిస్తున్నవైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 ప్రజాపాలన ప్రతినిధిమం డలపరిధిలో చిల్లకల్లు సి.డి.పి.ఓ కార్యాలయం నం దు జరిగిన పోషకాహార మాసోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.అనంతరం చిరుధాన్యా లతో తయారుచేసిన పోషకాహార పిండి వంటల ప్రద ర్శన కార్యక్రమాన్ని సందర్శించి నియోజకవర్గ వ్యాప్తంగా 267 అంగన్వాడి కేంద్రాలలో పనిచేసే వర్కర్లకు లు ,హెల్పర్లకు 6 జతల యూనిఫార్మ్ ను పంపిణీ చేశా రుఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పేదరికం తో గర్భిణీలు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడంతో రక్తహీనతకు గురవుతున్నారని అని అన్నారు.వారికి పుట్టిన బిడ్డలు ఆరోగ్య సమస్యలతో సతమతమవు తున్నారని తెలిపారు. దీనిని గమనించిన ప్రభుత్వం తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తుందని తెలిపారుమ హిళలకు సంబంధించి ఇచ్చిన అన్ని హామీలను అమ లు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పని చేసే వర్కర్లకు లు,హెల్పర్లకు అధికారులకు వచ్చిన వెంటనే జీతాలు పెంచడమే కాకుండా పదోన్నతులు క ల్పించారన్నారు.పాత స్మార్ట్ ఫోన్ ల స్థానాల్లో కొత్త స్మార్ట్ ఫోన్లు అందించారూ అని తెలిపారుఅనంతరం అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు తమ అంగన్వాడి కేం ద్రాలలో చిన్న చిన్న సమస్యలను తెలపగా వారి సమ స్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వ రరావు,విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి ,మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ బజారు సాయి,నాయకులు శేషం ప్రసాద్,ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి. ఉమాదేవి,చిల్ల కల్లు సిడిపిఓ జే.లక్ష్మీ భార్గవి,ఏ సిడిపిఓ నాగమణి,ఆ యుష్ డాక్టర్ వాణి,యోగా ట్రైనర్ పిలై లీలావతి,ఐ సిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం.. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 64 వ డివిజన్ 282 వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. కండ్రిక ఎన్ ఎస్ సి బోస్ నగర్లో విస్తృతంగా పర్యటించి 429 గడపలను సందర్శించారు. ఇంటింటికీ తిరిగి ముఖ్యమంత్రి సంతకం చేసిన పథకాల లబ్ధి బ్రోచర్లను అందజేశారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. టీడీపీ పాలన అంతా అన్నీ అబద్ధాలు, పచ్చి మోసాలతోనే సాగిందని విమర్శించారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే ఈ ప్రభుత్వం వ్యవస్థలను ప్రజలకు చేరువ చేసిందన్నారు. తెలుగుదేశం హయాంలో రాష్ట్ర సంపదను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దోచుకుంటే ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు పంచిపెట్టారని తెలిపారు.విభజనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోవడానికి ప్రధాన కారణం చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతమని మల్లాది విష్ణు విమర్శించారు. ప్రత్యేక హెూదా సహా విభజన హామీల సాధన కోసం వైసీపీ ఎంపీలు అలుపెరుగని పోరాటం చేస్తుంటే టీడీపీ ఎంపీలు మాత్రం బాబును అరెస్ట్ చేశారని ఢిల్లీలో గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర హక్కులు కాపాడటంలో చొరవ చూపవలసిన టీడీపీ ఎంపీలు అవినీతికి పాల్పడిన బాబును సమర్థించడం సిగ్గుచేటన్నారు. పైగా సానుభూతి కోసం ఢిల్లీలో దీక్షలు చేయడం రాష్ట్ర పరువును తీయడమేనని అభిప్రాయపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో రూ.371 కోట్లు అవినీతి జరిగినట్లు సీఐడీ అధికారుల లోతైన విచారణలో స్పష్టంగా తేలిందన్నారు. ఈ కేసులో ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లుగా నిర్ధారించుకున్న తర్వాతే కోర్టు చంద్రబాబుకు జుడిషియల్ కస్టడీ విధించిందన్నారు. కనుకనే నిరసన తెలపడానికి టీడీపీ నాయకులు సైతం ముందుకు రావడం లేదని కానీ ఎల్లోమీడియా మాత్రం రాష్ట్రం అతలాకుతలం అయిపోతున్నట్లు ప్రజలలోకి తప్పుడు సంకేతాలు పంపుతోందని మండిపడ్డారు. ఎవరెన్ని సానుభూతి డ్రామాలాడినా వాస్తవాలు ప్రజలకు తెలుసని మల్లాది విష్ణు అన్నారు. ఈసారి ఎన్నికల్లో చంద్రబాబును శాశ్వతంగా ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈ(ఇంజనీరింగ్) గురునాథం, డీఈ(యూజీడీ %ు% వాటర్ సప్లై) రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఎస్.కె.ఇస్మాయిల్, జిల్లెల్ల శివ, పందిరి వాసు, మాతా మహేష్, మేడా రమేష్, కొక్కిలిగడ్డ నాని, చెక్కా నరసింహరావు, తాండవ కోటి, వెంకటేశ్వరమ్మ, రావి విమల, తులసమ్మ, దేవిరెడ్డి సంజీవరెడ్డి, సాదం శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడి ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మం డల పరిధిలోని జుజ్జూరు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అం దిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గూర్చి అడిగి తెలు సుకున్నారు ఈ కార్యక్రమంలో వారికి కరపత్రాన్ని అం దజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో సంక్షే మం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగుతుంద న్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలలు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయన్నా రు. ప్రజలకు మంచి చేసేందుకు ముఖ్యమంత్రి వైయ స్ జగన్ మోహన్ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తు న్నారని తెలిపారు. అదేవిధంగా సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైయస్ జగన్ నూతన ఒర వడికి శ్రీకారం చుట్టి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖా తాల్లోనే సంక్షేమ పథకాల లబ్ధి (డబ్బు) జమ అయ్యే లా తద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపేలా ప నిచేస్తున్నారని చెప్పారు. ప్రజల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉండి ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాల య సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు

## కౌన్సిలర్ సస్పెన్షన్ పై హైకోర్టు స్టే



నరసాపురం, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :గత రెండు నెలల క్రితం తనను మునిసిపల్ కౌన్సిల్ సమావేశాల నుండి కక్షపూరితంగా సస్పెండ్ చేయగా తాను హైకోర్టును ఆశ్రయించగా ఇక ముందు జరిగే కౌన్సిల్ సమావేశాలకు అనుమతించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినట్లుగా జనసేన పార్టీ 22 వ వార్డు కౌన్సిలర్ భారతి సురేష్ మంగళవారం తెలిపారు. తనను కక్షపూరితంగా మున్సిపల్ సమావేశాల నుంచి సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ స్థానిక 22వ వార్డు కౌన్సిలర్ భారతి సురేష్ జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వాదోపవాదనల అనంతరం తదుపరి మునిసిపల్ సమావేశాలకు భారతి సురేష్ యధావిధిగా హాజరు కావచ్చని హైకోర్టు స్టే విధించింది. దీనిపై బొమ్మిడి నాయకర్ స్పందిస్తూ ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నాయకులకు, జన సైనికులుకు, వీర మహిళలకు ఏవిధమైన కష్టం వచ్చినా వారికి జనసేన పార్టీ తరపున తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా నాయకర్ తెలిపారు.

## చంద్రబాబు కోసం మహిళలు నిరాహార దీక్ష



జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 ప్రజాపాలన ప్రతినిధి జాతీ య తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమం త్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు మరియు అరెస్టులను నిరసిస్తూ పట్ట ణంలో శాంతినగర్ లో తెలుగు నాడు అంగన్వాడి, డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ గట్టిడి దుర్గాప్రసాద్ల ఆధ్వర్యంలో మహిళల సంఘీభావ నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు భారీగా దీక్షలో కూర్చుని నిరాహార దీక్ష చే పట్టారు. ఈ నిరాహార దీక్షలో కూర్చున్న మహిళలకు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం ర ఘురాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కండువాలు కప్పి దీక్ష ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండ ల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పా ల్గొన్నారు

## చంద్రబాబు నాయుడు అరెస్ట్ ఖండిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ చదలవాడ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 19 (ప్రజా పాలన ప్రతినిధి.): నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ ఆధారాలు లేని అక్రమ కేసు నుంచి కడిగిన ముత్యంలో బయటకు రావాలని గణనాథుని విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన!! డాక్టర్ చదలవాడ అరవింద బాబు.వినాయక చవితి సందర్భంగానరసరావుపేట నియోజకవర్గం లోని పలు గణనాథుని విగ్రహాలను సందర్శించి నారా చంద్రబాబునాయుడు ఈ అక్రమ కేసు నుంచి కడిగిన ముత్యం లాగా బయటకు రావాలని గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా చంద్రబాబు మీద వారి కుటుంబ సభ్యుల మీద ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు ను ఖండిస్తూ గోకవరం దళితులు నిరసన



గోకవరం ప్రజా పాలన సెప్టెంబర్ 19: స్కిల్ డెవలప్మెంట్ కేసులో కావాలని తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును జైల్లో పెట్టి ఉన్మాదిలా పైశాచిక ఆనందం పొందుతున్న సీఎం జగన్ పై గోకవరం దళితులు తీవ్ర ఆగ్రహం తెలియ చేసినారు. చంద్రబాబు మీద తప్పుడు కేసు పెట్టారని రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం లేదని రాజారెడ్డి రాజ్యాంగ నడుస్తుందని రాష్ట్ర తెదేపా ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ అన్నారు . 2024లో తెదేపా అధికారంలోకి రావడం తథ్యమని, బాబు మచ్చలేని చంద్రుడిలా బయటకు వస్తాడని మీరు చేసే అరాచకాలు ప్రతి దానికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని స్థానిక అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలలు వేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని సీఎం జగన్ తుంగలో తొక్కాడని మళ్లీ అంబేద్కర్ రాజ్యాంగం రావాలి అంటే తెదేపా అధికారంలోకి రావడం తప్పదని అది చారిత్రక అవసరమని భరత్ అన్నారు. అనంతరం "బాబుతో నేను " అనే కరపత్రాలను ఇంటింటికి పంచి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించడం జరిగినది .ఈ విధంగా ప్రతి దళితవాడలోని చంద్రబాబు అక్రమ అరెస్టును ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామని తెదేపా మళ్ళీ గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గునుపే భీమరాజు. జక్కల చిన్ని. రాపాక ఝాన్సీ లక్ష్మీబాయి. ఇజ్జిన బుజ్జి . కొల్లపు చంటి. గునిపే భాను. గునుపే బాల. వడ్లపాటి పవన్. పినిపే అభి. కొల్లపు చందు. పేదూరి పోతురాజు .గ్రేస్ కమల. రాణి. రుపావతి. గడ్డం లక్ష్మి. రాణి .రాపాక ప్రేమ కుమారి వడ్లపాటి వెంకయ్య. గునిపే సుశీల అనేకమంది దళిత మహిళలు పురుషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైల్వే వాసు తల్లి మృతదేహానికి నివాళులర్పించిన పులివర్తి నాని



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన న్యూస్): విద్యానగర్ కు చెందిన రైల్వే వాసు తల్లి గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని వాసు తల్లి గారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## డాక్టర్ గొల్లమూడి రాజు రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆదరణ కూడిక




పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 19 (ప్రజా పాలన ప్రతినిధి.): డాక్టర్ గొల్లమూడి రాజు రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆదరణ కూడిక క్రిస్టియన్ పాలెం లో ఘనంగా నిర్వహించారు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.స్థానిక క్రిస్టియన్ పాలెం కు చెందిన డాక్టర్ గొల్లమూడి రాజు, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ .ఆంధ్ర ప్రదేశ్. వారు ప్రభువు నందు ఈనెల 18వ తారీఖున ప్రభువు నందు నిద్రించెను మంగళవారం వారి యొక్క జ్ఞాపకార్థ కూడిక స్థానిక క్రిస్టియన్ పాలెం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుల ఎజ్రా ,డైరెక్టర్ ,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మరియు పాస్టర్ మున్నంగిఎలీషా , మాజీ కౌన్సిలర్ సతీష్ , గొల్లమూడి ప్రభాకర్, గొల్లపూడి ప్రసాదు ,పాస్టర్ జాన్ మార్క్ మరియు మరియు డాక్టర్ రాజు సిస్టర్ జయమ్మ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## 7రోజులుగా చంద్రబాబు కోసం రిలే నిరాహార దీక్షలు




నందిగావు సెప్టెంబర్20 ప్రజా పాలన ప్రతినిధి చంద్ర బా బును జైలు నుంచి తక్షణవే విడుదల చేయాలని గత వారం రోజులుగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు నాయకలుస్థానిక రైతు పేటలో గల పా ర్టీ కార్యాలయం నందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా రు అదే క్రమంలో మంగళవారం రోజు కూడా వీరుల పాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దీక్షలో కూర్చున్నారు ఈకార్యక్రమంలో తెదేపా నేతలు ,కార్య కర్తలు వారి దీక్షకు సంఘీభావం తెలియజేశారు.

# విద్యాసంస్థల్లో విద్యార్థుల చేత వ్యవసాయం చేయించడం ఎంతో శ్రేయస్కరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 19:అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులు, వారి కుటుంబాలకు పోషకాహారం, విద్య నాణ్యతను మెరుగు పరచడానికి విద్యాసంస్థల్లో పంటలు పండించడం ఒక శక్తివంతమైన సాధనంగా ఉంటాయి అని ఆహార మరియు వ్యవసాయ సంస్థ ( ఎఫ్ ఏ ఓ) పేర్కొంటుంది అని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె వి రత్నం పేర్కొన్నారు. ఈ మేరకు కస్తూరిబా గాంధీ బాలి కల విద్యాసంస్థ లో మంగళ వారం ఉదయం విద్యార్థులు పలు కూరగాయ మొక్కలు విత్తనాలు నాటారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, పోషకా హారం, విద్యా కార్యక్రమాలతో కలి సి ఉంటే మనోవికాసం కలుగుతుం దన్నారు. ఆహార పదార్థాలు వృధా కావని, విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలలో విద్యార్థులు చేత వ్యవసాయం చేయిస్తూ చాలా సత్ఫలితాలు సాధించారన్నారు. భీమునిపట్నం మండలంలోని రాయపాలెం విద్యాసంస్థలు గడిచిన ఏడు సంవత్సరాలుగా విద్యార్థుల చేత ప్రకృతి ఆధారంగా వ్యవసాయం చేస్తున్నామన్నారు. తాము చిన్నప్పుడు స్కూల్లో చదివే రోజుల్లో మూడవ తరగతి నుంచి వ్యవసాయం చేసామన్నారు. తమకు తమ చిన్నప్పుడే ప్రకృతి ఆధారంగా వ్యవసాయం చేయడం ఉపాధ్యాయులను నేర్పించడం జరిగిందన్నారు. కె జి బి వి విద్యాసంస్థ ప్రిన్సిపాల్ గంగా మహాలక్ష్మి కుమారి మాట్లాడుతూ పలు మొక్కలు ఇప్పటికే పెంచుతున్నామని వంచ లేకపోవడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. అయినప్ప టికీ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు తాము సైతం ప్రకృతి ఆధారంగా పంటలు పండించేందుకు ముందుకు వచ్చామన్నారు. విద్యార్థులు తమ ఖాళీ సమయంలో ఒక అరగంట ఈ మొక్కల గురించి పట్టించుకుంటే వారందరికీ ఆరోగ్యకరమైన కూరగాయలు ఆకుకూరలు లభిస్తాయన్నారు. తమ విద్యాసంస్థలు ఇవన్నీ పెంచి విద్యార్థులకు తాము ఎలాంటి ఆహారం తింటున్నాము, ఎలాంటి ఆహారం తినకూడదు, ఆహారమే పరమ ఔషధం కాబట్టి ఆరోగ్యకరమైన ఆహారం తమ విద్యార్థులకు లభించే విధంగా తాము కృషి చేస్తున్నామన్నారు. పలు మొక్కలు నాటిన అనంతరం విద్యార్థులు సైతం తాము చేస్తున్న ఈ కార్యక్రమం తమ ఆరోగ్యం కోసమేనా అని వివరించారు. శారీరక శ్రమ చేయడం ద్వారా తాము సైతం ఉన్నతంగా జీవించడానికి ఉపకరిస్తుందని పేర్కొన్నారు.

## మెగా జాబ్ మేళా గోడ పత్రికలను ఆవిష్కరించిన నరసరావుపేట శాసనసభసభ్యులు డా.గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 19 (ప్రజా పాలన ప్రతినిధి.)డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జాబ్ మేళను నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు మాట్లాడుతూ నరసారావుపేట శాసనసభసభ్యులు డా. గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి అధ్వర్యంలో సెప్టెంబర్ నెల 23-09-2023 వ తేదిన, నరసారావుపేట ఇంజనీరింగ్ కాలేజీ, కోటప్పకొండ రోడ్, నరసారావుపేట, పల్నాడు జిల్లా నందు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళా యొక్క గోడ పత్రికలను నరసారావుపేట నియోజకవర్గ శాసనసభసభ్యులు డా. గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి మంగవారం వారి కార్యలయం నందు ఆవిస్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పల్నాడు జిల్లా పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలెనిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 18 కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు మాస్టర్ మైండ్, అపెక్స్ సొల్యూషన్, స్కిల్ క్రాఫ్ట్, ఫ్లిప్ కార్ట్ మరియు తోషిబా వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 10,000 - 35,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమనికి పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు మరియు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్ఎస్సి, ఇంటర్, ఐట్ఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-45 సం।।ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

చిరునామా: తేదీ :- 23-09-2023
సమయం :- ఉదయం 9:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును.
స్థలం :- నరసారావుపేట ఇంజనీరింగ్ కాలేజీ, కోటప్పకొండ రోడ్, నరసారావుపేట, పల్నాడు జిల్లా
సంప్రదించవలసిన నంబర్లు:
ఏ. రమ్యా: 8328544388 , ఎం. వీరాంజనేయులు : 9160200652, వై. శ్రీనివాస రెడ్డి : 9908482907

ఔత్సాహిక యువతి యువకులు ముందుగా www.apssdc.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు. గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాకాల డివిజన్ రైతు విభాగం కన్వీనర్ గా సామిరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ జగన్నాథం రెడ్డి ఎన్నికైనందుకు తుడా చైర్మన్ మోహిత్ రెడ్డికి ధన్యవాదాలు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన న్యూస్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాకాల డివిజన్ రైతు విభాగం కన్వీనర్ గా సామిరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ జగన్నాథం రెడ్డి ఎన్నికైన సందర్భంగా ఆయన తుడా ఛైర్మన్, వైఎస్ఆర్సిపి చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డిని ఆయన స్వగృహంలో తన పరివారంతో కలిసి వెళ్ళి పూల బొకే అందించి దుశ్యలవతో సత్కరించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా సామిరెడ్డిపల్లి సర్పంచ్, పాకాల డివిజన్ రైతు విభాగం కన్వీనర్ జగన్నాథం రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు పెట్టిన చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నకి, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని గ్రామీణ ప్రాంతాల నుంచి మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, ముని రెడ్డి, దేవేంద్రారెడ్డి, దేవరాజులు రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, మోహన్ బాబు, జనార్ధన్, వంశీ, మురళి, దొరస్వామి, హరిప్రకాష్, రాజు, గంగయ్య, సాంబయ్య, వైఎస్ఆర్సిపి పాకాల మండల ఎస్సీ కన్వీనర్ వి.గోపి పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## ఏర్పేడు వైసిపి నూతన అధ్యక్షుడు కూ నాటి. రమణ యాదవ్



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్.ఏర్పేడు వైసిపి నూతన అధ్యక్షుడు కూ నాటి. రమణ యాదవ్. ఏర్పేడు మండలం వైసిపి సీనియర్ నాయకులు కూనాటి రమణ యాదవ్ ను శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నూతనంగా ఏర్పేడు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులుగా నియమించారు. మంగళవారం తన పార్టీ కార్యాలయంలో రమణ యాదవ్ కు నియామక పత్రాలు అందజేశారు. కునాటి రమణయ్య యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్న గారు నా బాధ్యతను పెంచి ఏర్పేడు మండల వైసీపీ జెండానునా పైన నమ్మకంతో నిలిపినందుకు ఆయనకు నా జీవితాంతం రుణపడి ఉంటానని తెలియజేశారు. వైసిపి పార్టీని ఏర్పేడు మండలం లో తిరుగులేని పార్టీగా, అందర్నీ కలుపుకొని వెళుతూ రాబోయే 2024 ఎన్నికల్లో ఏర్పేడు మండలంలో అధిక మెజార్టీ ఓట్లనుసాదింప చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడుమండల నాయకులు అయినటువంటి పాతవీరాపురం జయ చంద్ర, మాజీ ఎంపీటీసీ మునిరత్నంరెడ్డి ,బండారుపల్లి ముని రెడ్డి, కూ నాటి రమణ యాదవ్ ను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

## చంద్రబాబుకు అండగా పోస్టుకార్డుల ఉద్యమం



నరసాపురం, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో అవినీతి పేరుతో తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం నరసాపురం పట్టణంలో ముస్లిం మైనారిటీ మహిళలు పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తమ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో ఈ విపత్కర పరిస్థితులలో మీ వెంట మేమున్నామంటూ ఆయనకు అండగా నిలిచి సంఘీభావం తెలిపేందుకు ఈ పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా మహిళా కార్యదర్శి యూనిస్ బేగం, లాలూ, బీబీ, మాలీ, సర్కారి, జరీనా, రౌసియా, రెహమానీ, మున్నీ, సఖినాబీ, ఆమ్ దున్నీసా, రజియా, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## 49 రోజులుగా రాజన్న ఉచిత భోజనం



జగ్గయ్యపేట సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలోని కోదాడ రోడ్ లో గల వైసీపీ పార్టీ కార్యాలయం నందు గత 49 రోజులుగా ప్రభుత్వపై సామినేని ఉదయభాను సారధ్యంలో పేదలకు ఆహారాన్ని అం దించే గొప్ప ఉద్దేశంతో చేపట్టిన రాజన్న ఉచిత భోజ న కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. అదే క్రమం లో మంగళవారం రోజు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వ హించి అనేకమంది పేద ప్రజలకు ఆహారాన్ని అందజే శారు మంగళవారం రోజుతిప్పిరెడ్డి లక్ష్మారెడ్డి మనవ డు తిప్పి రెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.




# ట్రోల్స్ కి పని చెబుతున్న థమన్

టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ కి థమన్ సొంతం చేసుకున్నాడు. మెజారిటీగా స్టార్ హీరోల సినిమాల కి అతను సంగీతం అందిస్తున్నాడు. ఏడాదికి 10 సినిమాలకి తక్కువ కాకుండా థమన్ చేస్తున్నాడు. వీటిలో మెజారిటీగా స్టార్ హీరోల చిత్రాలే ఉండటం విశేషం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు వీరసింహారెడ్డి, వారసుడు, బ్రో సినిమాలకి థమన్ సంగీతం అందించారు. వీటిలో ఒక్క పాట కూడా గుర్తుండిపోయే విధంగా లేదనే విమర్శలు వచ్చాయి. కమర్షియల్ బీట్స్ తప్ప అల వైకుంఠపురంలో తరహాలో ఎక్కువ రోజులు వినిపించే సాంగ్స్ అయితే లేవు. రామ్ పోతినేని స్కంద మూవీకి కూడా థమన్ మ్యూజిక్ అందించారు. ఇప్పటి వరకు మూవీ నుంచి వచ్చిన ఏ ఒక్క సాంగ్ కూడా వైబ్ క్రియేట్ చేయలేదు. తాజాగా కల్ట్ మామ అంటూ ఒక ఐటెం సాంగ్ స్కంద నుంచి ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ పాట కూడా మ్యూజిక్ పరంగా తేలిపోయిందనే మాట వినిపిస్తోంది. అలాగే రామ్ చరణ్, శంకర్ కాంబోలో తెరకెక్కుతోన్న గేమ్ చేంజర్ నుంచి జరగండి జరగండి అనే ఓ సాంగ్ లీక్ అయ్యింది. ఈ సాంగ్ కూడా పెద్దగా ఆకట్టుకునేస్థాయిలో లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాంగ్స్ విషయంలో థమన్ ని సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేస్తూ ఉంటారు. ఎక్కడో ట్యూన్స్ కాపీ చేసి తన సినిమాలకి వాడేస్తూ ఉంటాడనే విమర్శలు అతనిపైన ఉన్నాయి. వీటిపై థమన్ చాలా సార్లు వివరణ ఇచ్చారు. అయితే ఈ ఏడాదిలో థమన్ నుంచి వచ్చిన



ఒక్క ఆల్బమ్ కూడా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకోలేదు. తాజాగా స్కంద, గేమ్ చేంజర్ సాంగ్స్ విషయంలో కూడా తేలిపోయాడనే మాట సోషల్ మీడియా సర్కిల్ లో వినిపిస్తోంది. దీంతో థమన్ మరోసారి ట్రోలర్స్ కి మంచి పని పెట్టాడనే మాట వినిపిస్తోంది. ఈ సాంగ్స్ పైన ట్రోలింగ్ జరిగే ఛాన్స్ అయితే ఉంది. మరి వారికి సమాధానం చెప్పాలంటే బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కచ్చితంగా ఒకటైనా థమన్ నుంచి రావాలి. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాకి కూడా థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'పుష్ప 2' ఐటమ్ సాంగ్ పై క్రేజీ రూమర్ ?




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన 'పుష్ప- ది రైజ్' చిత్రంలో సమంత ఐటమ్ సాంగ్ సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పుష్ప-2 లోని ఐటమ్ సాంగ్ అప్ డేట్ కోసం బన్నీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో 'పుష్ప 2' ఐటమ్ సాంగ్ పై ఓ క్రేజీ రూమర్ వినిపిస్తోంది. హీరోయిన్ జాన్వీ కపూర్ చేత ఈ ఐటమ్ సాంగ్ చేయించాలని సుకుమార్ ప్లాన్ చేస్తున్నాడని.. సమంత సాంగ్ కంటే కూడా.. జాన్వీ కపూర్ పై సాంగ్ అదిరిపోతుంది అని టాక్ నడుస్తోంది. మరి ఐటమ్ సాంగ్ కి జాన్వీ కపూర్ ఒప్పుకుంటుందా? చూడాలి.ప్రస్తుతం జాన్వీ కపూర్, ఎన్టీఆర్ దేవర సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది. మొత్తానికి పుష్ప 2 సినిమాని సుకుమార్ వెరీ ఇంట్రెస్ట్ గా ప్లాన్ చేశాడు. పైగా ఈ పుష్ప సీక్వెల్ లో కొన్ని కీలక పాత్రలతో పాటు పలు కొత్త పాత్రలు కూడా ఈ పుష్ప 2లో పరిచయం కానున్నాయి. అందుకే పుష్ప 2 కోసం ఫ్యాన్స్ రెట్టింపు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మించింది. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు. ఇక వచ్చే షెడ్యూల్ లో గుంతకల్లు నల్లమల అడవుల ప్రాంతంలో ఓ హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# పాన్ ఇండియా లీగ్‌లో మరో తమిళ తంబి

సౌతిండియన్ సినీపరిశ్రమల్లో ఒక కొత్త పరిణామం అంతకంతకు ఉత్కంఠ రేపుతోంది. బాహుబలి స్టార్ ప్రభాస్ తర్వాత పాన్ ఇండియా స్టార్ డమ్ కోసం ప్రయత్నించే హీరోల సంఖ్య అమాంతం పెరిగింది. స్వభాషతో పాటు ఇరుగు పొరుగు భాషల్లోను తమ పరిధిని విస్తరించుకునేందుకు ఎవరికి వారు తమ వంతు ప్రయత్నాలతో బిజీగా ఉన్నారు. ప్రభాస్ కంటే చాలా ముందే రజనీకాంత్, కమల్ హాసన్, విక్రమ్ లాంటి స్టార్లు పాన్ ఇండియా సినిమాలతో ఆకట్టుకున్నవారి జాబితాలో ఉన్నారు. కానీ రేస్ లోకి ప్రభాస్ రాకతో అమాంతం సన్నివేశం మారింది. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సెట్ చేసిన కొత్త ట్రెండ్ తో దేశంలోని అన్ని పరిశ్రమల్లో చాలా మంది హీరోలు ఆ రేంజులో పాన్ ఇండియా



మార్కెట్లను కొల్లగొట్టాలని కలలు కనడం మొదలైంది. డార్లింగ్ ప్రభాస్ సహచరులైన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. యంగ్ టైగర్ ఎన్టీఆర్.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. ఇప్పటికే పాన్ ఇండియా రేసింగ్ ని పరాకాష్ఠకు చేర్చారు. ఆర్.ఆర్.ఆర్ స్టార్లుగా చరణ్, ఎన్టీఆర్ ఇప్పటికే పాన్ ఇండియా స్టార్ డమ్ అందుకున్నారు. తదుపరి వరుసగా పాన్ ఇండియా అప్పీల్ ఉన్న స్టార్ డైరెక్టర్లతో వీళ్లంతా పని చేస్తున్నారు. అలాగే రాజమౌళితో సినిమా చేస్తుండడంతో మహేష్ బాబు కూడా పాన్ ఇండియా రేసులో చేరారు. మరోవైపు తమిళం నుంచి కూడా ఇలాంటి పోటీ ఉత్పన్నమైంది. అక్కడ చాలాకాలంగా దళపతి విజయ్, తలా అజిత్ సహా చాలామంది స్టార్లు పాన్ ఇండియా మార్కెట్ కొల్లగొట్టాలని కలలుగంటున్నారు. ఇక తమిళం-తెలుగులో అసాధారణ స్టార్‌డమ్ అందుకున్న సూర్య సైతం ఇప్పుడు సౌతిండియాలో ఇతర మార్కెట్లతో పాటు ఉత్తరాది మార్కెట్ పైనా కన్నేశాడు. తన పరిధిని అమాంతం విస్తరించేందుకు ధీటైన ప్రణాళికలతో దూసుకొస్తున్నాడు. సూర్య తదుపరి బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తూ అమాంతం చర్చల్లోకొస్తున్నాడు. తన స్థాయిని ఒకేసారి పదింతలు పెంచుకునే ప్రయత్నమిదని క్రిటిక్స్ విశ్లేషిస్తున్నారు.

# 'దేవర' పై యాక్షన్ మళ్లీ మొదలు !




స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా 'దేవర'. సైమా అవార్డ్స్ కోసం ఎన్టీఆర్ దేవర షూటింగ్ కి గ్యాప్ ఇచ్చాడు. ఐతే, దుబాయ్ నుంచి ఎన్టీఆర్ తిరిగి రావడంతో ఇప్పుడు ఈ సినిమాకి సంబంధించిన కొత్త షెడ్యూల్ పై క్లారిటీ వచ్చింది. రేపటి నుంచి ఎన్టీఆర్ పై సోల్మన్ మాస్టర్ కొరియోగ్రఫీలో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించబోతున్నారని తెలుస్తోంది. ఈ యాక్షన్ షెడ్యూల్ లో జూ.ఎన్టీఆర్ తో పాటు సైఫ్ అలీఖాన్, శ్రీకాంత్ లు కూడా పాల్గొనబోతున్నారని టాక్. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది.కాగా ఈ సినిమా కోసం లెంగ్తీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నాడు కొరటాల. కాబట్టి.. ఈ సినిమా షూట్ వేగంగా జరగనుంది. అన్నట్టు ఈ సినిమాలో ఎన్టీఆర్ లుక్ కూడా అదిరిపోతోందట. అందుకు తగ్గట్టుగానే తన పాత్ర కోసం తారక్ కూడా డిఫరెంట్ మేకోవర్ ట్రై చేస్తున్నాడు. మొత్తానికి.. ఈ సినిమా కోసం కొరటాల కూడా బాగా కసరత్తులు చేస్తున్నాడు. ఇప్పటికే ఎన్టీఆర్ - కొరటాల కాంబినేషన్ లో గతంలో వచ్చిన 'జనతా గ్యారేజ్' పెద్ద హిట్ కావడంతో ఈ సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి.

# 'గుంటూరు కారం'లో మూడో హీరోయిన్ ?


సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కానీ తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం.. ఇప్పుడు 'గుంటూరు కారం'లో మూడో హీరోయిన్ కూడా ఉంటుందట. కేవలం రెండు సీన్లకు మాత్రమే పరిమితం అయ్యే ఆ పాత్రలో కాజల్ అగర్వాల్ అయితే బాగుంటుందని మేకర్స్ ఫీల్ అవుతున్నారు. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో చూడాలి. అయితే, గుంటూరు కారం చిత్రంలో ఈ మూడో హీరోయిన్ పాత్ర సెకండ్ హాఫ్ లో వస్తోందట. కాగా గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ సినిమా నడుస్తోంది. ముఖ్యంగా మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %డ% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 28వ సినిమాగా తెరకెక్కుతుంది. జనవరి 13, 2024న రిలీజ్ ఈ సినిమా కానుంది.




# మ్యాడమ్ టుస్సాడ్స్‌లో ఐకాన్ స్టార్ విగ్రహం



అమితాబ్ బచ్చన్, షారూఖ్ ఖాన్, షాహిద్ కపూర్ లాంటి బాలీవుడ్ హీరోలకు మ్యాడమ్ టుస్సాడ్స్ లో మైనపు విగ్రహాలు వెలసిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ నుంచి ప్రభాస్, మహేష్ లాంటి స్టార్లకు మ్యాడమ్ టుస్సాడ్స్ లో విగ్రహాల్ని ఆవిష్కరించారు. ఇప్పుడు లండన్ మ్యాడమ్ తుస్సాడ్స్ లో జాతీయ అవార్డు గ్రహీత, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఇటీవల దీనిపై మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. 'పుష్ప 2' చిత్రీకరణకు బ్రేక్ తీసుకుని మరో రెండు రోజుల్లో బన్ని నేరుగా లండన్ మ్యాడమ్ టుస్సాడ్స్ కి వెళతారని తెలిసింది. అక్కడ రెండు రోజుల పాటు తన మైనపు విగ్రహానికి అవసరమైన కొలతలు ఇవ్వడం సహా ఇతరత్రా ఫార్మాలిటీస్ ని ముగించుకుని తిరిగి వస్తాడని తెలిసింది. వచ్చే ఏడాది ఈ మైనపు విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం ఉందని తెలిసింది. ప్రభాస్ - మహేష్ తర్వాత ప్రతిష్ఠాత్మక మ్యాడమ్ తుస్సాడ్స్ లో విగ్రహం కలిగి ఉండే స్టార్ గా బన్ని పేరు రికార్డులకెక్కనుంది. ఇటీవలే పుష్ప చిత్రంలో నటనకు గాను అల్లు అర్జున్ కి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ దక్కింది. ఇదే ఉత్సాహంలో అతడు పుష్ప 2 ని మరో లెవల్ కి తీసుకెళ్లాలని హార్డ్ వర్క్ చేస్తున్నాడు. పుష్ప 2తో అతడి రేంజ్ మరో లెవల్ కి ఎదగనుందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.